జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 77 విశాఖపట్నం గురువారం 02 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00

## రేషన్ షాపుల్లో మినీ ఎల్‌పీజీ సిలిండర్లు..

### కేంద్రమంత్రి ప్రకటన



ఢిల్లీ: రేషన్ దుకాణాల ద్వారా మినీ-ఎల్పీజీ సిలిండర్ల విక్రయానికి వెసులుబాటు కల్పించామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రేషన్ షాపుల్లో ఆహార ధాన్యాలతో పాటు ఇతర వస్తువులు కూడా అందుబాటులో ఉంచామని అందులో భాగంగా మినీ ఎల్పీజీ సిలిండర్లు విక్రయిస్తున్నట?్లు తెలిపారు. రేషన్ షాపుల్లో మినీ ఎల్పీజీ సిలిండర్ల విక్రయానికి సంబంధించి ఇప్పటికే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చర్చించామని మంత్రి తెలిపారు. అయితే రేషన్ షాపుల నిర్వహణ పూర్తిగా రాష్ట్రాల చేతుల్లో ఉందన్నారు. ఆసక్తి ఉన్న రాష్ట్రాలు రేషన్ షాపుల్లో మినీ-ఎల్పీజీ అందిస్తున్నాయని ఆయన వెల్లడించారు. రేషన్ షాపుల్లో ఎల్పీజీ సిలిండర్లకు సంబంధించి వైఎస్సార్సీపీ ఎంపీలు కోటగిరి శ్రీధర్, ఎన్. రెడ్డెప్పలు అడిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమాధానం ఇచ్చారు.

## ఓటీఎస్‌పై దుష్ప్రచారాన్ని...

## సీరియస్‌గా తీసుకోండి: జగన్



తాడేపల్లి,డిసెంబరు 01 ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం(వన్ టైం సెటిల్‌మెంట్)పై దుష్ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సీఎం జగన్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఓటీఎస్‌పై దుష్ప్రచారానికి సంబంధించి కఠినంగా ఉండాలని చెప్పారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు.ఓటీఎస్ పథకం ద్వారా లక్షలమంది పేదలకు లబ్ధి చేకూరుతోందని, చట్టపరంగా హక్కులు దాఖలుపడతాయని తెలిపారు. మేలు చేస్తున్న పథకం పట్ల దురుద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల్లో సందేహాలు, అనుమానాలు ఉంటే అధికారులు ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించాలని సీఎం జగన్ సూచించారు. పథకం ద్వారా వచ్చే లబ్ధిని, రిజిస్టర్ పత్రాల ద్వారా లబ్ధిదారులకు మాఫీ అవుతున్న అసలు, వడ్డీ వివరాలను కూడా చూపించాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

## దిశ బిల్లులో లోపాలు: కేంద్రం

ఢిల్లీ: ఏపీ ప్రభుత్వ పంపిన దిశ బిల్లులో కొన్ని లోపాలున్నాయని కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా తెలిపారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ పరిమళ నత్వానీ అడిగిన ప్రశ్నకు ఏకే మిశ్రా సమాధానం ఇచ్చారు. దిశ బిల్లుపై ఏపీని వివరణ కోరామన్నారు. ఏపీ నుంచి ఇంకా వివరణ రాలేదని ఆయన పేర్కొన్నారు. వచ్చిన తర్వాత పరిశీలించి రాష్ట్రపతి ఆమోదానికి పంపుతామని ఆయన తెలిపారు.

## మరింత బలపడిన అల్పపీడనం



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. రాగల 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల రాయలసీమలో కురిసిన భారీ వర్షాలకు అపార ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పలు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. ఈ సంఘటనలు మరువక ముందే తిరిగి రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో ప్రజలు వణికిపోతున్నారు.

## మరో కీలక ప్రాజెక్టుకు..

## శంకుస్తాపన చేయనున్న ప్రధాని మోదీ..?



ఢిల్లీ:: ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం ఉత్తరాఖండ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన ఢిల్లీ-డెహ్రాడూన్ కారిడార్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలోనే ప్రధాని మోదీ.. దాదాపు రూ. 18,000 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేయనున్నాని .. ప్రధానమంత్రి కార్యాలయం బుధవారం వెల్లడించింది. ఈ ప్రారంభోత్సవాల అనంతరం ఉత్తరాఖండ్ రాజధానిలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభలో కూడా ప్రధాని ప్రసంగిస్తారని తెలిపింది. కేంద్ర ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ (ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే జంక్షన్ నుండి డెహ్రాడూన్ వరకు) సహా 11 అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.కాగా.. ఈ ఎకనామిక్ కారిడార్‌తో ఢిల్లీ నుంచి డెహ్రాడూన్‌కు ప్రయాణ సమయం సగానికి తగ్గనుంది. మూడు గంటల్లోనే ప్రయాణం పూర్తవుతుందని అధికారవర్గాలు తెలిపాయి. ఈ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్టును రూ. 8,300 కోట్ల వ్యయంతో చేపట్టారు. ఈ ప్రాజెక్టుతో ఢిల్లీ నుంచి డెహ్రాడూన్ వరకు ప్రయాణ సమయం ఆరు గంటల నుంచి దాదాపు 3 గంటల వరకు తగ్గుతుంది. దీంతోపాటు ఈ కారిడార్‌ను జంతుసంరక్షణ కోసం చర్యలు తీసుకుంటూ నిర్మించారు. అక్కడక్కడ జంతుసంరక్షణ కోసం అండర్ పాస్‌లు సైతం నిర్మించారు. జంతువుల కోసం ఆసియాలో అతి పొడవైన ఎలివేటెడ్ వన్యప్రాణి కారిడార్ (12 కి.మీ) కూడా ఈ ప్రాజెక్టు పరిధిలోకే రానుంది. రూ. 1700 కోట్ల వ్యయంతో యమునా నదిపై నిర్మించిన 120 మెగావాట్ల వైసి జలవిద్యుత్ ప్రాజెక్ట్, అలాగే హిమాలయన్ కల్చర్ సెంటర్‌లో రాష్ట్ర స్థాయి మ్యూజియం, 800 సీట్ల ఆర్ట్ ఆడిటోరియం, లైబ్రరీ, సాంస్కృతిక సమావేశ కేంద్రం కూడా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా, డెహ్రాడూన్‌లో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ పెర్ఫ్యూమరీ అండ్ అరోమా లేబొరేటరీ (సెంటర్ ఫర్ అరోమాటిక్ ప్లాంట్స్)ను ప్రధాని ప్రజలకు అంకితం చేస్తారు.

## చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి క్షమాపణలు చెప్పిన వల్లభనేని వంశీ



అమరావతి: ఏపీలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక అంశంపై రాష్ట్రంలో రాజకీయ రగడ కొనసాగుతూనే ఉంది. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారే రేగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చంద్రబాబు సతీమణికి క్షమాపణలు చెప్పారు. నేను భువనేశ్వరిపై పొరపాటున వ్యాఖ్యలు చేశానని, ఎమోషన్‌లో ఒక పదం తప్పుగా దొర్లిన మాట వాస్తవమని అంగీకరిస్తూ క్షమాపణలు చెప్పారు. నా వ్యాఖ్యలకు నేను బాధపడుతున్నా.. టీడీపీలో నాకు అందరికంటే ఆత్మీయురాలు భువనేశ్వరి. భువనేశ్వరిని నేను అక్కా అని పిలుస్తా.. అని అన్నారు. కులం నుంచి వెలివేస్తారనే భయంతో క్షమాపణ చెప్పలేదు.. నేను మనస్ఫూర్తిగా క్షమాపణ చెబుతున్నా. చంద్రబాబు నాయుడును కూడా క్షమపణ కోరుతున్నా.. తప్పు జరిగినందుకు పశ్చాత్తాప పడుతున్నానని అన్నారు. ఈ వివాదంలో అందరూ సంయమనం పాటించాలని అన్నారు. నా నుంచి ఇంకోసారి ఇలాంటి తప్పు దొర్లదు. నా ఆత్మ సాక్షిగా క్షమాపణ చెబుతున్నానని వంశీ అన్నారు.



## పెన్షన్ తీసుకునే వారికి కేంద్రం గుడ్ న్యూస్


న్యూఢిల్లీ: వృద్ధ పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే గడువును పొడగించింది. పెన్షనర్లు తాము బతికే ఉన్నామని ఏటా పోస్టాఫీసు లేదంటే బ్యాంకుల్లో లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాలి. అయితే ఇది ప్రతి ఏడాది నవంబర్ 30వ తేదీలోపు సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఈసారి ఈ గడువును డిసెంబర్ 31కి పెంచింది. దేశంలో కొవిడ్-19 దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది. కొవిడ్ వల్ల ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొనేది వృద్ధులేనని కేంద్రం పేర్కొంది. ఇప్పటికీ సర్టిఫికెట్ సమర్పించని వారు చాలా మంది ఉన్నారని, వారి ప్రయోజనాలు కూడా ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.

## సిరివెన్నెల అంత్యక్రియలు పూర్తి




హైదరాబాద్, పాటల సిరిసంపన్నుడు సిరివెన్నెల సీతారామశాస్త్రి ఇక లేరు అన్నది అభిమానులు జీర్ణించుకోలేనిది. ఆయన కలం ఇక సిరాను చిందించక మౌనముద్రలో ఉంటుందన్నది తట్టుకోలేనిది. జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో నేడు ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి. నేటి ఉదయం భౌతిక ఖాయాన్ని సిరివెన్నెల ఇంటి నుంచి ఫిలింఛాంబర్ కి తరలించారు. అక్కడ వేలాదిగా అభిమానులు ఆయన కడచూపు కోసం తపించారు. సినీరాజకీయ నాయకులు సిరివెన్నెల పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. చాలామంది సిరివెన్నెలతో అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. అనంతరం మహా ప్రస్థానానికి యాత్ర కొనసాగింది. పెద్ద కుమారుడు సాయి వెంకట యోగేశ్వర శర్మ నిప్పంటించారు. ఆయన అంతిమయాత్ర అలా ముగిసింది. ఏపీ ప్రభుత్వం తరపున..గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి పార్థివదేహానికి ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని నాని నివాళులర్పించారు. తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప రచయిత సిరివెన్నెల అని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఏపీ ప్రజల తరపున సిరివెన్నెల కుటుంబసభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిరివెన్నెల కుటుంబానికి ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## ఆందోళనలో మరణించిన రైతుల డేటా లేదు: కేంద్రం



న్యూఢిల్లీ: కేంద్రం మరోసారి ఆశ్చర్యకరమైన వార్త చెప్పింది. వివాదాస్పద సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తూ వందలాది రైతులు మరణించిన విషయం తెలిసిందే. అయితే ఈ మరణాలకు సంబంధించిన డేటా తమ దగ్గర లేదని కేంద్రం ప్రకటించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, బుధవారం పార్లమెంట్‌లో ఆరు ప్రశ్నలకు సమాధానంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అంతే కాకుండా డేటా తమ దగ్గర లేనందువల్ల రైతులకు పరిహారం ఇవ్వలేమని ఆయన తేల్చి చెప్పారు. దీంతో కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి.రైతుల మరణాలపై డేటా లేదని కేంద్ర ప్రభుత్వం ఇలా చెప్పడం ఇది రెండవసారి. జూలై-ఆగస్టులో జరిగిన వర్షాకాల సమావేశాల్లో కూడా రైతుల మరణాలపై తమ వద్ద డేటా లేదని ప్రభుత్వం తెలిపింది. సాగు చట్టాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తూ సుమారు 800 మంది రైతులు మరణించారని బీజేపీయేతర పార్టీలు సహా అనేక మంది చెబుతున్నారు. వీరికి పరిహారం కూడా పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది. కొద్ది రోజుల క్రితం వీరికి పరిహారం ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రకటించారు. ఆయా రాష్ట్రాలకు లభించిన డేటా కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు లభించలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.



# అన్నదాతకు అండగా ఉంటాం... జగనన్నది రైతు ప్రభుత్వం: ఎమ్మెల్యే విడదల రజిని



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)అన్నదాత ఎలాంటి కష్టంలో ఉన్నా.. ఆదుకునే ప్రభుత్వం తమదని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. ఈ ఏడాది మిర్చి పంటకు అంతుచిక్కని తెగుళ్ల సోకి అన్నదాతలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే విడదల రజిని నాదెండ్ల మండలంలోని తూబాడు, చిరుమామిళ్ల గ్రామాల శివార్ల పరిధిలోని మిర్చి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ తామర పురుగు ఈ ఏడాది కొత్తగా చేరిందని, పూతలోకి ఈ పురుగులు చేరి తినేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల కాసిన పూత కాసినట్లు రాలిపోతోందని వాపోయారు. కాయలు కాయడం లేదని, ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆందోళన వ్యక్తంచేశారు. ఒక్కో ఎకరాకు రూ.75వేల వరకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది దేశవ్యాప్తంగా మిర్చి పంట దెబ్బతిన్నదని, కొత్త రకం పురుగులు ఉధృతం అవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నమాట నిజమేనని చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ ఈ సమస్య ఉన్నదని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ అయిన ప్రతి పంటకు ఇప్పటికే ప్రభుత్వమే బీమా చెల్లించిన విషయం తెలిసిందేనన్నారు. రైతులందరికీ వైఎస్సార్ బీమా ద్వారా నష్టపరిహారం దక్కేలా ప్రభుత్వంతో మాట్లాడతానన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఉద్యానవన శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే పంట నష్టం అంచనాలు రూపొందించేలా చూస్తానన్నారు. అన్నదాతకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి మన ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉంటారని తెలిపారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతామని ఎమ్మెల్యే అన్నారు. ఆమె వెంట మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాదెండ్ల మండల జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, నాదెండ్ల సొసైటీ ప్రెసిడెంట్ సింగారెడ్డి కోటిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ రైతులు చిక్క ఆంజనేయులు, నడికట్టు చిన్ననరసింహా రెడ్డి, బత్తుల సీతారామిరెడ్డి, యామర్తి పాపయ్య,జొన్నలగడ్డ బాలస్వామి, కోట చిట్టిబాబు జంగాల పల్లి ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు మేకల పిచ్చి రెడ్డి,మేకల శ్రీనివాసరెడ్డి, లూర్దు రెడ్డి,గుర్రం ఉపేంద్ర,గుత్తా యామలయ్య, దండా నాగేశ్వరరావు, కిలారు రవీంద్ర,మరియు పలువురు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న మొండి తోక జగన్ మోహన్ రావు

నందిగామడిసెంబర్1ప్రజాపాలనప్రతినిధి:ప్రపంచ ఎ యిడ్స్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఆ రోగ్య మిత్రలు, ఆశా కార్యకర్తలు ,ఆస్పత్రి సిబ్బంది ,వి ద్యార్థులు ,అంగన్వాడి కార్యకర్తలతో కలసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిర్వహించిన అవగాహన ర్యాలీ లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఎయిడ్స్ వ్యాధికి ఎన్నో మందులు, పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని కాబట్టి సమాజంలో ఎ యిడ్స్ వ్యాధి సోకిన వాళ్లని మనతో సమానంగా జీవించేలా చేసి మనోధైర్యం కల్పించాలని సూచించారు ,హెచ్ఐవి సోకిందంటే ఆత్మహత్యలకు పాల్పడే రోజు ల నుండి ప్రజలే స్వయంగా అవగాహన పెంచుకునే స్థాయికి చేరుకున్నామన్నారు. అదేవిధంగా ఎయిడ్స్ వ్యాధికి సంబంధించిన మందులు ఏఆర్టీ సెంటర్లలలో అందుబాటులో ఉన్నాయని ,వ్యాధి సోకిన వారు మందులు వాడేలా చైతన్యపరచాలని సూచించారు ,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశా ఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకెళ్లారని ,ఎయిడ్స్ వ్యాధి సో కిన వారికి పెన్షన్ కూడా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ,వైస్ చైర్మన్ మరియు కౌన్సిల్ సభ్యులు ,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ,ఏఆర్టీ సెంటర్ సూపర్వైజర్ ,ఆ స్పత్రి సిబ్బంది ,ఆశ మరియు అంగన్వాడి కార్యకర్తలు ,విద్యార్థులు పాల్గొన్నారు.




# క్లీన్ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ విజయవాడనే లక్ష్యం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని.. ఈ మేరకు స్వచ్ఛ సంకల్పానికి ప్రజలందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్యనారాయణపురంలో స్వచ్ఛ సంకల్ప వాహనాలను స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థ పదార్థాలను వేర్వేరుగా సేకరించవలసిన ఆవశ్యకతపై గిరివీధిలోని ఇంటింటికీ తిరిగి గృహ యజమానులకు వివరించారు. క్లాప్ కార్యక్రమం క్రింద కేటాయించిన వాహనాలను ప్రజలందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. అనంతరం గృహ యజమానులకు 3 రకాల చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతులమీదుగా విజయవాడలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కొత్త వాహనాలతో గతంలో కంటే చెత్త సేకరణ సులభంగా, వేగవంతంగా అవుతుందన్నారు. విజయవాడ నగరంలో దాదాపు 250 వాహనాలు అందుబాటులోకి రాగా ఒక్కో డివిజన్ విస్తీరణ, నివాస గృహాలను బట్టి చెత్త సేకరణ వాహనాలను కేటాయించడం జరుగుతోందన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం యొక్క లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ప్రభుత్వ ఉద్యోగులపై ఉందని మల్లాది విష్ణు గారు అన్నారు. నగరంలో ప్రతిరోజు 500 టన్నులకు పైగా చెత్త బయటకు వస్తుందని ఇటువంటి పరిస్థితుల్లో పర్యావరణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ సంకల్పం నూరు శాతం సాఫల్యత ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ఒక మహోద్యమంలా సాగాలన్నారు. మరోవైపు స్వచ్ఛ సర్వేక్షణ్ -2021 పురస్కారాల్లో నగరానికి జాతీయస్థాయిలో అవార్డు లభించడం ఆనందంగా ఉందని మల్లాది విష్ణు అన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 4,320 నగరాలు ఈ అవార్డు కోసం పోటీ పడగా విజయవాడ మూడో స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమన్నారు. నగర ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. ప్రధానంగా వ్యర్థాల సేకరణ - విభజన, రీసైక్లింగ్, కాలువల్లో పూడికతీత, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ వంటి పలు సూచికల ఆధారంగా ఇది సాధ్యపడిందన్నారు. పరిసరాల పరిశుభ్రతలో నగరపాలక సంస్థ అనుసరిస్తున్న విధానాలను ఏడాది పాటు గమనించిన కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయాలను సేకరించి మరీ విజయవాడను స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో విజయవాడ నగరాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ దోనెపూడి శీను, నాయకులు మైలవరపు రాము, కమ్మిలి రత్న, రాజశేఖర్, సుధీర్ బాబు, చాంద్, సనత్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల డిసెంబర్ 1ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నీటి పారుదల శాఖ అధికారులు -సి బ్బంది మరియు పలు గ్రామాల సర్పంచులు ,మండల అధికారులతో శాసనసభ్యుడు మొండితోక జగన్ మో హన్ రావు గ్రామాలకు తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజలకు సరిపడా- స్వచ్ఛమైన తాగునీటిని అం దజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ,గ్రామాలలో తాగునీటి సరఫరాలో ఉన్న ఇబ్బందులను స్థానిక సి బ్బంది ,అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరి ష్క రించాలని ఆదేశాలు జారీ చేశారు. తాగునీటి సమ్య లున్న చోట త్వరితగతిన సమస్యలను పరిష్కరించి, ప్రజలు ఏ విధంగా ఇబ్బందులకు గురికాకుండా చూ డాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పంచా యతీ కార్యదర్శులు ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పల్లెల్లో పర్యటించి తాగునీటి సరఫరాపై నిఘా పెట్టాలని చె ప్పారు.తాగునీటి సమస్యలపై దృష్టి కేంద్రీకరించాంతా గునీటి సమస్యలపైనే ఒక్కొక్క రోజు ఒక్కొక్క మండ లంలో తిరిగి అధికారులతో, ప్రజలతో సమీక్షలు జరు పుతానని చెప్పారు. తాగునీటి కోసం ఏ ఒక్కరూ ఇ బ్బంది పడుకూడదని ,తాగునీటి సమస్యలు పరిష్క రించి, శాశ్వత తాగునీటి పరిష్కారాలను సిద్ధం చేయ డమే తన లక్ష్యమని పేర్కొన్నారు ,అదేవిధంగా క్షేత్ర స్థాయిలో నిత్యం తాగునీటి నాణ్యత పరీక్షలను నిర్వ హించాలని ,అవసరమైన చోట పైపులైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ,గ్రామాలలో తాగునీటి పైప్లైన్ లకు బిగించిన ప్రవేట్ మోటార్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ,లీకేజ్ లు లేకుండా తాగునీరు వృధా కాకుండా ప్రతి కుటుంబానికి సరిపడా తాగునీ టిని సరఫరా చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నా రు ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎంపీపీ ,వైస్ ఎంపీపీ ,జెడ్ పి టి సి, మండల తహసీల్దార్ ,ఎంపీడీవో ,పలు గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,ఇరిగేషన్ డీఈ, ఏఈ ,నీటి పారుదల శాఖ అధికారులు ,సిబ్బంది ,వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పొన్నూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో డస్ట్ బిన్ లు పంపిణీ



పొన్నూరు డిసెంబర్ 1(ప్రజా పాలన ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ ఈ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం లోని 8వ వార్డు సచివాలయం పరిధిలో బుధవారం మూడు డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. రాధా పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. వ్యర్థాలను రోడ్లపై మురుగు కాలువల్లో వేయకుండా తడి, చెత్త, పొడి చెత్త, ఘన వ్యర్థాలను మూడు విభాగాలుగా డస్ట్ బిన్ లో వేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. వార్డు ప్రజలు అభిప్రాయాలను ఈ కార్యక్రమంలో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పాలనపై శ్రద్ధ లేదు: బండారు



కొత్తపేట(ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు చేయడంపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వానపల్లిలో బుధవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మ గౌరవ సభ నిర్వహించారు. సభలో సత్యానందరావు మాట్లాడుతూ రైతు సమస్యలు, పెరిగిన నిత్యావసర ధరలు, దళితులు,బీసిలు సంక్షేమం , అధ్వాన్నంగా రోడ్లు తదితర సమస్యలుకు జగన్మోహనరెడ్డి చేతగాని తనమే కారణమన్నారు. అన్న ఎన్టీఆర్ తనయ నారా భువనేశ్వరిపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.నిత్యవసర వస్తువులు పప్పులు,ఉప్పులు,నూనెలు సిమెంటు మరియు ఇసుక ఒకటేమిటి అన్నింటి ధరలు దారుణంగా పెరిగిపోయాయి.అప్పుల ఊబిలోనుండి బయట పడటానికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు మోటార్లు బిగించడం రైతులకు ఉరితాడు బిగించడంతో సమానమని బండారు అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 5 ఏళ్ళలో 26 వేల కిలోమీటర్లు రోడ్లు వేయడం జరిగింది, కానీ జగన్ ప్రభుత్వంలో కనీసం ఒక్కరోడ్డు కూడా వెయ్యలేని పరిస్థితి ఉందని అన్నారు.టీడీపీ హయాంలో చెత్తనుండి సంపద సృష్టించడం జరిగితే, జగన్ ప్రభుత్వంలో చెత్తపై కూడా పన్ను విదిస్తున్నారు, మరుగుదొడ్లు నిర్మిస్తే వాటిపై కూడా పన్ను విదిస్తున్నారు ఈ చేతకాని ప్రభుత్వం వారిని అన్నారు.గ్రామ పార్టీ ప్రెసిడెంట్ నూకల వీరన్న అధ్యతన జరిగిన ఈసభలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాసరావు,పల్లి భీమా రావు, గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు, సలాది నాగేశ్వరరావు, కాసా సాగర్, రెడ్డి తాతాజీ, మాకే నాగభూషణం,బళ్ల సుధారాణి, గనిశెట్టి రామారావు, పొలాబత్తుల సుబ్రహ్మణ్యం, ఈదల సత్తిబాబు, త్సామా బాబు, సాదే శ్రీనివాస్, వడ్డి వెంకన్న, రెడ్డి శ్రీను, గుబ్బల మూర్తి, కముజు శ్రీను,చవల జగన్నాధం,బండారు వీరబాబు, బోడపాటి మారుతి,బండారు బులితాత,చోడపనీడి భాస్కరరావు, కంచుస్థంభం రామకృష్ణ, పల్లి యేసు,యర్రంశెట్టి బుజ్జి,దూలం రాంబాబు, పాలూరి గోవిందు, చింతా శ్రీరామారెడ్డి, అద్దంకి చంటి, చెల్లి బాసు,తోరాటి నాయుడు, సానబోయిన సురేష్, ఇమ్మిడి నాగరాజు మరియు గ్రామ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పాత బిట్రగుంట పాఠశాలకు కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం..



బిట్రగుంట డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి :బోగోలు మండలం కొండ బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత బిట్రగుంట నందు వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు కేంద్రంన్నకు గురువారం ఉపాధ్యాయులను నియమించరు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శ్రీమతి మెతుకు రాజేశ్వరి మాట్లాడుతూ మహిళా విద్య పైన దేశప్రగతి ఆధారపడి ఉంటుందని ప్రతి బాలిక విద్య తో పాటు చేతివృత్తులు నేర్చుకుంటే కుటుంబమునకు చేదోడువాదోడుగా ఉంటుందని విద్యార్థులకు శ్రద్ధ వహించాలని అన్నారు .ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధరరావు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రసాద్ రావు ప్రిన్సిపల్ చైర్మన్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంపూర్ణ గృహ హక్కు వసూళ్లు ఆపాలి



నరసాపురం, డిసెంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :జగనన్న సంపూర్ణ గృహహక్కు పేరుతో వన్ టైం సెటిల్మెంట్ (ఓటియస్)అని చెప్పి బలవంతపు వసూళ్లు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండల తహసీల్దార్ మల్లిఖార్జున రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ కరోనా బాధలనుండి తేరుకోకుండానే ప్రస్తుతం తుఫాన్లు, అధిక వర్షాలు ప్రజల్ని అతలాకుతలం చేస్తున్న సమయంలో పాత బకాయిలు వసూళ్ళ పేరుతో గృహ యజమాలపై ప్రభుత్వ నిర్బంధం సమంజసం కాదని అన్నారు. డబ్బులు చెల్లించని వారికి సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. సొంత స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి రిజిస్ట్రేషన్లు అక్కర్లేదని అందుచేత వారి రుణాలను మాఫీ చేయాలని కోరారు.ప్రభుత్వ కాలనీలో ఇళ్ళు నిర్మించుకున్న వారిలో ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని అన్నారు.అలా కాకుండా బలవంతంగా వసూలుకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొగాకు పూర్ణ, బొక్కా శ్రీనివాస్, తెలగంశెట్టి సత్యనారాయణ, గుత్తుల శ్రీరామచంద్రుడు, పొగాకు నారాయణరావు, గుబ్బల శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ మధ్యతరహ పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు..

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ పి,విజయ కుమారి దేవి..




చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణంలోని స్థానిక సుబ్బయ్య తోట లోని యూనియన్ బ్యాంక్ బ్రాంచి నందు చీఫ్ మేనేజర్ పి,విజయ కుమారి దేవి ఆధ్వర్యంలో సూక్ష్మ మధ్యతరహ పరిశ్రమల వారికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా విజయకుమారి దేవి మాట్లాడుతూ ఎమ్ ఎస్ ఎమ్ ఈ,(సూక్ష్మ మధ్యతరహ పరిశ్రమల)రుణాలకు సంబంధించి ఆదాయాలకు బ్యాంక్ తరుపున వచ్చి 10శాతంనుంచి 20శాతం వరకు ఋణంపొంది నష్టపోయిన వారికి ఋణాలు మంజూరు చేస్తూనట్లు,మరియు కొత్తవారికి రుణాలు మంజూరు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు,ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పసుమర్రు బ్రాంచి మేనేజర్ కె, ఎ, కార్తిక్ మాట్లాడుతూ పంట రుణాలు తీసుకొన్న రైతులకు అత్యావసరాలకు ఎటువంటి హామీ లేకుండా కిసాన్ తత్కాల్ పథకం క్రింద 50 వేల రూపాయలు రుణాలు ఇస్తూ గ్రామ స్వయం సహాయక సంఘాలు, 20 లక్షల వరకు ,పట్టణాల్లో 10 లక్షల వరకు రుణం పొందవచ్చని ,ఎమ్ ఎమ్ ఈ లకు ఫెస్టివల్ బొనాంజా పేరిట అతిత్వరలో వడ్డీతో డిసెంబర్ 31లోపు పాతవారికి30-40శాతం ప్రత్యక రుణాలు ఇస్తున్నట్లు, మరో 15 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు ఇస్తూనట్లు తెలియజేసారు.ఈ సమావేశంలో చిలకలూరిపేట యూనియన్ బ్యాంక్ క్లస్టర్ లోని బ్యాంక్ మేనేజర్లు కార్తిక్,ప్రమోద్ అనురాగ్,చిన్న నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎస్పీ ఫిర్యాదు పరిష్కారం

పొన్నూరు డిసెంబర్1 (ప్రజా పాలన ప్రతినిధి) : గుంటూరు రూరల్ ఎస్పీవిశాల్ గున్ని ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో అందిన ఫిర్యాదు పరిష్కారం అయిందని పొన్నూరు అర్బన్ సిఐ పి.శరత్ బాబు బుధవారం విలేకరుల కు తెలిపారు.ఎస్పీ ఆదేశాలతో ఫిర్యాది దారు అయిన యలవర్తి లక్ష్మి తల్లి చిట్టినేని పద్మ నివాసానికి వెళ్లి సమస్యను పరిష్కారం చేసినట్లు పేర్కొన్నారు.సదరు వ్యక్తి డబ్బు చెల్లింపు చేస్తానని హామీ ఇచ్చి, రూ 2 లక్షలు ఇచ్చినట్లు సిఐ తెలిపారు.మిగతా సొమ్మును కొంత గడువు లోపు చెలించేందుకు ఇచ్చిన హామి మేరకు చిట్టినేని పద్మ సమ్మతించినట్లు చెప్పారు.దింతో సమస్య పరిష్కారం అయింది.ఈ కార్యక్రమంలో ఎస్సై హాషీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా డబ్బుల్ని వాడుకున్న జగన్ ప్రభుత్వం పై మహిళలు తిరగబడాలి: టిడిపి పట్టణ తెలుగు మహిళలు



చిలకలూరిపేట:(ప్రాజపాలన ప్రతినిధి) పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ తెలుగు మహిళలు మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డ్వాక్రా పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా పని చేస్తుందని, తెలుగు మహిళలు విమర్శించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలువురు మహిళా టిడిపి నాయకురాలు మాట్లాడుతూ అభయ హస్తం పేరుతో డ్వాక్రా మహిళలు మోసగిస్తూ చివరకు జగన్ భస్మాసుర హస్తం చూపారని ఎద్దేవా చేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించే విధంగా రెండు దశాబ్దాల క్రితం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. డ్వాక్రా పథకం ద్వారా ప్రతి నెల చిన్న మొత్తాలతో పొదుపును ప్రారంభించి తద్వారా ప్రభుత్వ సాయం పొందుతూ డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగారని వివరించారు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుల కోసం ఏకంగా డ్వాక్రా పథకాన్ని తాకట్టు పెట్టేసారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది గ్రూపుల్లో నుంచి 2 వేల కోట్ల రూపాయలను జగన్ ప్రభుత్వం వాడేసుకోవడం దారుణమన్నారు. దీంతో అభయ హస్తం పథకం నుంచి తప్పుకున్నట్లుగా భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) బహిరంగ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసింది అన్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది డ్వాక్రా మహిళలు నష్టపోయారు. డ్వాక్రా వయోజనులు, మహిళలు శ్రేయస్సు దృష్ట్యా అభయ హస్తం పథకాన్ని కొనసాగించే విధంగా జగన్ ప్రభుత్వం వెంటనే ఎల్ఐసి తో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అభయ హస్తం పేరుతో లక్షలాది మంది మహిళలకు కోట్లాది రూపాయలతో లబ్ధి జరుగుతోందంటు జగన్ ప్రభుత్వం చేసిన ప్రకటనలను ఇప్పటికైనా మహిళలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా మహిళలపై కక్ష సాధింపు దిశగా పనిచేస్తున్న జగన్ ప్రభుత్వం పై మహిళలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. పర్సెంటా... అర పర్సెంటా... వెయిటు... డిసెంబర్ కల్లా పోలవరం... వియ్ ఆర్ కమిటెడ్ అన్నారు కదా? అనిల్ కుమార్ యాదవ్ పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం తేదీని ఎప్పుడు ప్రకటిస్తారని చలోక్తి విసిరారు. ఈ కార్యక్రమంలో షేక్ జరీనా సుల్తానా టిడిపి కౌన్సిలర్స్ కొత్త కుమారి, కూనల ప్రమీల, కంచర్ల కరుణ, పాములపాటి శివకుమారి, జంగా సుజాత మరియు అమరా రమాదేవి, షేక్ నజీరున్నీసా బేగం, పోపూరి లక్ష్మి, పి.భూలక్ష్మి, రాయి పద్మ, షేక్ గౌస్యా, అన్నపుదాసు లక్ష్మి, సి.హెచ్.పద్మ, మిద్దెల వనిత భాయ్, షేక్ హనీఫాబీ పాల్గొన్నారు.




## తెదేపా అధికారంలోకి వస్తే ఉచితంగా ప్రభుత్వ ఇళ్లకు రిజిస్ట్రేషన్: టిఎన్ ఎస్ఎఫ్ మాదిగ నాగరాజు

గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ,ఎన్టీఆర్ ఇండ్లను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని టిఎన్ఎస్ఎఫ్ మాదిగ నాగరాజు, రంజిత్, రామా నాయుడు, సురేంద్ర రెడ్డి అన్నారు.మాజీ ఎంఎల్ ఏ డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రమాదేవి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు రిజిస్ట్రేషన్ కు రూ.10 నుండి రూ. 20 వేల దాక వసూలు చేస్తున్నారని పేద ప్రజలు పంటలు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటుంటే సీఎం జగన్ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.నాటి టీడీపీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు ఉచితంగా ఇళ్లు,స్థలాలు ఇస్తే జగన్ వారి నుండి ముక్కుపిండి డబ్బులు కట్టిస్తున్నాడని సీఎంకు పేదలపై ప్రేమ ఉంటే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సమావేశంలో భీమా,వీరేష్, రంజిత్,లతీఫ్,రఘు,అర్జున్,సునీల్ రవి,షెక్షావలి, పాల్గొన్నారు.



## చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

కావలి, డిసెంబర్ 1, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డిసెంబర్ 14వ తేదీ మాదిగ విద్యార్థుల ఛలో ఢిల్లీలో జరుగు భోవువిద్యార్థుల మహాసభను జయప్రదం చేయడంలో భాగంగా మాదిగ విద్యార్థులను సిద్ధం చేయడంలో భాగంగా బుధవారం కావలి మండలం ఆర్ సి పాలెం లో కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి మండల అధ్యక్షుడు ఏసు మాదిగ, గ్రామ అధ్యక్షుడు కత్తి శివయ్య, మాదిగ విద్యార్థులు, పాల్గొన్నారు.

## హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..




నరసరావుపేట, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోమ్ నందు రాష్ట్ర మాలమహానాడు వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ హలో మాలా ఛలో ఢిల్లీ పేరిట జంతర్ మంతర్ వద్ద ఈనెల 15 నుండి 18 వరకు జరుగు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక నిరసన దీక్ష కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి మాలలు తరలిరావాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాల మాదిగలను విడగొట్టే ప్రయత్నం చేస్తుందని కిషన్ రెడ్డి ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తూ ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాట్లాడటం ఈ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమేనని రెండు తెలుగు రాష్ట్రాలలో కిషన్ రెడ్డి పర్యటన ఎక్కడ ఉన్నా మాలలు అడ్డుకుంటామన్నారు. ప్రయివేటీకరణ పేరిట ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేయడం, ఆర్టికల్ 341ప్రకారం వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆ విషయాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారని, బీజేపీ ప్రభుత్వం పరిశ్రమలను ప్రయివేటీకరణ చేయటంతోపాటు చాపకింద నీరులాగా రిజర్వేషన్ను ఎత్తి వేసే ప్రక్రియ చేపట్టిందని రైతు చట్టాలు విషయంలో ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుందొ అదేవిధంగా విశాఖ ఉక్కు ని ప్రయివేటీకరణ నిలిపివేయటం ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించటం మరియు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి అన్నారు. లేనిపక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్, రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరక్టర్ పిల్లి మేరి ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల అనిలా, మాలమహానాడు గుంటూరు జిల్లా అధ్యక్షులు దారా హేమా ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయపూడి కోటీ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సాతులూరి బసవయ్య, గంటినపాటి గాబ్రియేలు, పెరికల రాయప్ప ,గుంటి ప్రశాంత్ ,మాతంగి బంగారం, సీనియర్ అడ్వకేట్ కిరణ్ ,మండాది ప్రభుదాసు ,గుంటూరు జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జ్ గోదా బాల, నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం , వినుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ కీర్తి పార్టీ వెంకటేష్, వినుకొండ నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు కొమ్మతోటి %భాఖు% ,పుష్పరాజు, చావా సామేలు, దారా నరసింహ, విప్పర్ల విజయేందర్ రావు, గాలి అశోక్, మాల ప్రోలు ప్రకాష్ , మెడబలిమి సాంబ, చావా బాబు, మండాది అనీల్, ప్రకాశ్, జంగ ఆయిలు, శ్యామ్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చు



చీరాల(ఒంగోలు) : విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చని, భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఏ పీ ఓ ఎస్ ఎస్ స్టేట్ కోఆర్డినేటర్ ఐ. ఇన్నా రెడ్డి అన్నారు. అందరికీ విద్య చదువుకుంటే భవిత బంగారం అనే నినాదంతో ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని తెలియజేస్తూ, శ్రీ మేధా వి జూనియర్ కాలేజ్ విద్యోదయ స్కూల్ ల సమైక్య ఆధ్వర్యంలో, భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏ పీ ఓ ఎస్ ఎస్ స్టేట్ కోఆర్డినేటర్ ఐ.ఇన్నారెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మరి ఏ ఇతర కారణాల వల్లనైనా అర్థాంతరంగా ఆగిపోయిన చదువును కొనసాగించేందుకు, ప్రభుత్వం ఏ పీ ఓ ఎస్ ఎస్ ఏర్పాటు చేసిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏ పి ఓ ఎస్ ఎస్ విద్యా సేవలను, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తొలు త స్టేట్ కోఆర్డినేటర్ ఐ ఇన్నారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాస రెడ్డి లను శ్రీ మేధా వి కాలేజ్ డైరెక్టర్ ఎంవి దుర్గా కుమార్, విద్యోదయ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం వి శివ ప్రసాద్ లు, మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు. ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి చీరాల రైల్వే స్టేషన్ ఎదురు మానవహారం ఏర్పాటు చేసి ఏ పీ ఓ ఎస్ ఎస్ యొక్క ఉద్దేశ్యం విద్య యొక్క ఉపయోగాలు తెలియజేశారు కార్యక్రమంలో శ్రీ మేధావి కళాశాల ప్రిన్సిపా ల్ సత్యనారాయణ అవినాష్ కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయం లాభసాటిగా ఉండాలని, ప్రతి ఒక్క రైతు ఆర్థికంగా స్థిరపడాలనే ప్రభుత్వలక్ష్యం



చీరాల(ఒంగోలు) : ప్రతి ఒక్క రైతు ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో, వ్యవసాయం లాభసాటిగా ఉండాలని,ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతాంగ సంక్షేమానికి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం,ఆయన తనయుడు కరణం వెంకటేష్ సైతం తమ వంతు కృషి చేస్తున్నారని, రైతు భరోసా కేంద్రం మండల అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు.చీరాల మండలంలోని వాడరేవు,తోటవారిపాలెం గ్రామ పంచాయతీ ఆర్ బి కె కేంద్రాలలో ఎరువుల పంపిణీ జరిగింది. ఈ పంపిణీ విధానాన్ని ఆర్ బి కె అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు.కొత్తపాలెం, చీరాలనగర్,గాంధీనగర్ పంచాయతీ లలోని రైతు భరోసా కేంద్రాలలో, ఎరువుల పంపిణీ విధానాన్ని, చీరాల మండలం ఆర్.బి.కె. చైర్మన్ కావూరి రమణారెడ్డి పరిశీలించారు. రైతులందరికీ ఎరువుల పంపిణీ సక్రమంగా జరగాలని , ఆర్ బి కె అధికారులను ఆయన ఆదేశించారు. రైతులందరు ప్రభుత్వం అందజేస్తున్న ఎరువులను వినియోగించుకోవాలని కోరారు. ఇంకా ఎరువులు అవసరమైతే, ఎమ్మెల్యే కరణం.బలరామకృష్ణమూర్తి, వైసిపి యువనేత కరణం.వెంకటేష్‌బాబుల దృష్టికి తీసుకెళ్ళి, సత్వరమే అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎరువులను రైతు భరోసా కేంద్రాలలో, అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తానన్నారు.కార్యక్రమంలో తోటవారిపాలెం గ్రామ ఆర్ బి కె చైర్మన్ గందూరి వెంకట్రావు కమిటీ సభ్యులు ఆయా పంచాయతీ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరు ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు ధర్నా



పీలేరు,ప్రజాపాలన ప్రతినిధి. డిసెంబర్ 01 : ఈరోజు చిత్తూరు జిల్లా పీలేరు ప్రజాసంఘాలు మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దళిత సంఘ నాయకుల పట్ల పీలేరు తహసీల్దార్ కులవివక్ష వ్యవహార శైలిపై మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీసుల జోక్యంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన,యం.ఆర్.పి.యస్,బి.యస్.పి,యస్.యస్.యు.ఐ, డి.బి.యస్.యాప్, జనసేన,సి.పి.ఐ. మాలమహనాడు, నాయకులు మాట్లాడుతూ నిన్నటి దినం 30-11-2021(మంగళవారం) స్థానిక పీలేరు మండల తహశీల్దార్ ను కలిసి పీలేరు మండలంలో గత సంవత్సర కాలంగా ఎస్సి,ఎస్టీ,విజిలెన్స్%డ%మానిటరింగ్ సమావేశం నిర్వహణ జరలేదని సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారని మాట్లాడేందుకు పీలేరు మండల మాలమహనాడు సంఘ నాయకులు, దళిత సంఘాల నాయకులు రెవెన్యూ కార్యాలయానికి రాగా తహసీల్దార్"దళితులని మీరు ఏమైనా బోర్డులు" తగిలించుకున్నారా అని కించపరిచేలా దిగజారుడు వ్యాఖ్యలతో అవమానకర రీతిలో దళితుల ఆత్మగౌరవం దెబ్బతినెలా వ్యవహార శైలి ఉంది అని ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు .దళిత సంఘాల నాయకుల పట్ల తహసీల్దార్ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ తహశీల్దార్ పై ఎస్సి,ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టం కింద పోలీస్ కేస్ నమోదు చేయాలని అలాగే జిల్లా ప్రధానాధికారి, సబ్-కలెక్టర్, ఆర్.డి.ఓ,లు తహశీల్దార్ పై శాఖాపరమైన చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు పాలకుంట శ్రీనివాసులు, యం.ఆర్.పి.యస్. రాష్ట్ర నాయకులు నడిమికండ్రిగ సుధాకర్ బాబు,తిమ్మయ్య,గురునాదం,సి.పి.ఐ. జిల్లా నాయకులు టి.యల్.వెంకటేష్, బి.యస్.పి.పీలేరు నియోజకవర్గ ఇంచార్జి చీకటిపల్లి ఎర్రప్ప,యస్.యస్.యు.ఐ, రాష్ట్ర నాయకులు అమృత తేజ,శ్రీకాంత్,సాయి సంపత్,డి.బి.యస్.యాప్, జిల్లా అధ్యక్షులు బద్దె భానుప్రకాశ్,జనసేన విద్యార్థి నాయకులు బాటసారి,మాలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నగిరిమడుగు సుభాష్, బి.దాము,బి.సురేష్,రాఘవ,పోతయ్య,విద్యార్థి నాయకులు మద్దెల చందు తదితరులు పాల్గొన్నారు.

## కార్గో డోర్ డెలివరీ సేవలు అందిస్తాం: డిపో మేనేజర్ హరి



కావలి డిశెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని డిపోలందు కార్గో డోర్ డెలివరీ సేవలు అందించడం జరుగుతుందని డిపో మేనేజర్ హరి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్గో సేవలు వినియోగి%శీ%చుకోదలచిన వారు డోర్ డెలివరీ సౌకర్యాలు కూడా వినియోగించుకొని ఆర్టీసీ ఆభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు. కావలి డిపో నుండి జనతాపేట కు చెందిన కొండప నాయుడు ,వెంకటేశ్వర్లు లకు డోర్ డెలివరీ పార్శిల్ ని స్వయంగా అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 02, డిసెంబరు 2021


## రాజధానిపై మరో చట్టం! మరో నాటకం!

బంగారు నాణాన్ని సముద్రంలోకి విసరడానికి ఒక్క మూరు?డు చాలు. వెయ్యిమంది మేధావులు కలిసి వెతికినా దాన్ని వెలికి తీయలేరు. ఆత్మవిమర్శ చేసుకొని తదనుగుణంగా సాగించని పరిపాలన ప్రజలకు పెనుశాపం, రాష్ట్రానికి మరణ శాసనం అవుతుంది. కేవలం అసూయతోనే అమరావతికి మరణ శాసనం రాయాలని చూస్తోంది నేటి ప్రభుత్వం. రెండేళ్లుగా మూడు రాజధానుల నిర్ణయాన్ని తెరపైకి తెచ్చి ప్రజల, రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ, పాలనా వికేంద్రీకరణ వేర్వేరు. కానీ సీఎం జగన్ మొండిగా అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో బహుళ రాజధానుల విన్యాసాలు చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ జగన్ ప్రవచించే నీతుల కింద నిజం కప్పబడి ఉంది. లోగుట్టును ప్రజలే అర్థం చేసుకోవాలి. బాధ్యతాయుతమైన పౌరులు క్రియాశీలంగా వ్యవహరించకపోవడం వల్లనే అధములు పాలకులుగా అవతారమెత్తి అన్యాయమైన చట్టాలు చేసి అమరావతిని భ్రష్టుపట్టించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు భారత రాష్ట్రపతి ఆమోదముద్ర ఉంది. సెంట్రల్ ఏక్ట్‌కు అనుగుణంగానే అప్పటి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సీఆర్డీఏ ఏక్ట్‌ను తీసుకువచ్చింది. రాష్ట్ర శాసనసభ దానిని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇప్పటి సీఎం జగన్మోహన్‌రెడ్డి అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా దానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రాజధానిగా అమరావతిని స్వాగతిస్తున్నానని సభలో ప్రకటించారు. ఏపీ రాజధానిగా అమరావతి నిర్ణయం ఆషామాషీగా, తూతూ మంత్రంగా జరిగింది కాదు. దీని వెనుక రాష్ట్రపతి ఆమోదం పొందిన పార్లమెంట్ ఏక్ట్ ఉంది. దీన్ని అనుసరించి కేంద్రప్రభుత్వం నిర్ణయించిన నిపుణుల కమిటీ ఉంది. ఆ కమిటీ చేసిన సిఫారసులు ఉన్నాయి. ఈ మేరకే రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నిర్ణయించింది. ఏపీ సీఆర్డీఏ ఏక్ట్ ప్రకారమే అమరావతికి భూ సేకరణ జరిగింది. 29,881 మంది రైతులు రాజధాని నిర్మాణానికి 34,322 ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారు. వారికి తగిన బెనిఫిట్స్ ఇవ్వడానికి గాను సీఆర్డీఏకు, రైతులకు మధ్య ఒప్పందం జరిగింది. 9.14(బి)లో 7వ పాయింట్, 18వ పాయింట్లలో అటు రైతులకు, ఇటు ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా అవగాహన ఒప్పందం పకడ్బంధీగా జరిగింది. ఇంత సుదీర్ఘ కసరత్తు జరిగాక మూడు రాజధానులపై జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిజంగా తుగ్లక్ చర్యే తప్ప మరొకటి కాదు. ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నా, రాజధానిని మూడు ముక్కలు చేయాలన్నా కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఆర్టికల్ 254 ప్రకారం సెంట్రల్ ఏక్ట్ ఆల్వేస్ ప్రివైల్స్ ఓవర్ స్టేట్ ఏక్ట్ (రాష్ట్ర చట్టం కన్నా కేంద్ర చట్టానిదే ఎల్లప్పుడూ పైచేయి). కేంద్ర చట్టాన్ని అతిక్రమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడమే తప్పు. అందుకే ఈ మూడు బిల్లులూ చెల్లవని కౌన్సిల్లో తెలుగుదేశం పార్టీ స్పష్టంగా చెప్పింది. అలాంటిది కేంద్ర చట్టానికి తూట్లు పొడిచారు. కౌన్సిల్ నియమాలను ఉల్లంఘించారు. రాజ్యాంగాన్ని తిరస్కరించారు. అందుకే రైతుల నుంచి, ప్రజాసంఘాల నుంచి, జేఏసీ నుంచి వందకు పైగా పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. కోర్టుల్లో జరిగిన వాదోపవాదాల్లో రాష్ట్ర ప్రభుత్వ అవకతవకలన్నీ బైటపడ్డాయి. దాంతో శృంగభంగం తప్పదని ఇప్పుడు ఈ మూడు బిల్లులను వెనక్కి తీసుకొన్నారు. అయితే ఈ సందర్భంగా అసెంబ్లీలోజగన్ మాట్లాడుతూ దీని స్థానంలో మరో సమగ్ర చట్టాన్ని తెస్తామని మరింత అయోమయానికి తెరతీశారు.రాజధాని విధ్వంసం వల్ల అక్కడ భూములిచ్చిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. లక్షల కోట్ల రూపాయల విలువైన రాష్ట్ర సంపద మట్టిపాలైంది. దానితో పాటు 13జిల్లాలకు తీరని నష్టం జరిగింది. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టేందుకు పెట్టుబడులు రాకపోవడం వల్ల సంపద నష్టంతో పాటు, ఉపాధి అవకాశాలు కోల్పోయి యువతకు తీరని నష్టం జరిగింది. దీనంతటికీ జగన్ రెడ్డిదే బాధ్యత. జరిగిన తప్పిదాలకు చింతించకుండా, కించిత్ పశ్చాత్తాపం లేకుండా, మరో సమగ్ర చట్టాన్ని తెస్తాననడం జగన్ అవివేకానికి, అహంకారానికి, మొండితనానికి నిదర్శనం. మరో సమగ్ర చట్టం తేవాలంటే దానికీ కేంద్రం నుంచి అనుమతి కావాలి, దాన్ని పార్లమెంట్ ఆమోదించాలి, తర్వాత అది ఆర్టికల్ 111 ప్రకారం రాష్ట్రపతి ఆమోదాన్నీ పొందాలి. ఈ విషయం ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 5(2), సెక్షన్ 6లలో స్పష్టంగా ఉంది. జగన్ రెడ్డి తేవాలనుకునే మరో చట్టానికి కేంద్రం అనుమతి కావాలంటే, ప్రధాని మోదీ అంగీకరించాలి, కేంద్రంలో అధికారపార్టీ బీజేపీ సుముఖంగా ఉండాలి. రాజధాని అమరావతికి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది విదితమే. దాదాపు రూ. 3వేల కోట్ల నిధులను రాజధాని నిర్మాణానికి కేంద్రం ఇచ్చింది. అమరావతి ఆందోళనల్లో రాష్ట్ర బీజేపీ కూడా భాగస్వామి అయింది. ఆ ఉద్యమంలో పాల్గొనాలని కేంద్ర హోం మంత్రి వారిని ఆదేశించినట్లు మీడియాలో చూశాం. దేశంలో రాష్ట్రాల విభజనలో క్రియాత్మక భూమిక కేంద్ర హోం మంత్రిత్వ శాఖదేనని తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ రెడ్డి మరో చట్టానికి కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇవ్వడం అనుమానమే. న్యాయపరమైన చిక్కులున్నాయని తెలిసి కూడా మరో సమగ్ర చట్టాన్ని తెస్తాననడం ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాన్ని మరింత భ్రష్టుపట్టించాలని చూడడమే. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఆలోచన లేదు, పెట్టుబడులు రాబట్టే సమర్థత లేదు. పైగా ప్రతి నిర్ణయంలోనూ రాజ్యాంగపరమైన అడ్డంకులను, న్యాయపరమైన చిక్కులను ఆయనే కొనితెచ్చుకుంటున్నాడు. న్యాయ వివాదాలు, రాజ్యాంగ వివాదాలే కాదు, సాంఘిక వివాదాలు, ప్రాంతీయ వివాదాలను రగిలించాలని చూస్తున్నాడు. రాజధాని రైతులకు జరిగిన అన్యాయం నిజానికి పెద్ద సాంఘిక వివాదం. సీఆర్డీఏకు, రైతులకు మధ్య ఒక ఒప్పందం జరిగింది. దానికి లీగల్ బైండింగ్ ఉంది. 34వేల ఎకరాలిచ్చిన 29గ్రామాల రైతులనే కాదు, మొత్తం 13జిల్లాలలో 16వేల గ్రామాలు, పట్టణాల ప్రజల ఆర్థిక స్థితిగతులను తన అడ్డగోలు నిర్ణయాలతో దెబ్బతీశారు జగన్. ఇక్కడ మరో ముఖ్యాంశం రాజకీయపరమైనది. అమరావతికి రాజధానిగా శాసనసభలో జగన్ రెడ్డి కూడా మద్దతు ఇచ్చారు. ఆయన పార్టీ ఆమోదంతోనే సభ రాజధానిగా అమరావతిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అమరావతి నుంచి రాజ ధానిని మార్చమని, మూడు రాజధానులు ఏర్పాటు చెయ్యమని రాష్ట్రంలో ఎవ్వరూ అడగలేదు. జగన్ సీఎం అయ్యాక విశాఖపట్నానికి ఉన్న స్థాయి తగ్గిందే తప్ప పెరగలేదు. చరిత్రను చూస్తే మహమ్మద్ బిన్ తుగ్లక్ హయాంలో రాజధానిని ఢిల్లీ నుంచి దౌలతాబాద్‌కు, అక్కడ నుంచి మళ్లీ ఢిల్లీకి మార్చాడు. అప్పుడు రాజ్యానికీ ప్రజలకూ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగింది. జగన్ దుష్పరిపాలన కూడా ఇలాగే రాష్ట్రాన్ని చెండక తింటున్నట్లు కాగ్ తాజా నివేదికలు ఋజువు చేస్తున్నాయి. అమరావతి కోసం కేంద్రం ఇచ్చిన నిధులు రూ. 3వేల కోట్లతో జరిగిన అభివృద్ధి విధ్వంసానికి జగనే బాధ్యుడు. ఆ కోట్ల ధనాన్ని జగన్ రెడ్డి నుంచే రాబట్టాలి. రైతులతో సీఆర్డీఏ కుదుర్చుకున్న ఒప్పందం బ్రేక్ అయితే దానికిగాను రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం కూడా ఆయన్నుంచే రాబట్టాలి. రైతులతో సీఆర్డీఏ కుదుర్చుకున్న అభివృద్ధి ఒప్పందం 9.14 (బి)లో 7వ పాయింటులో స్పష్టంగా ఏమున్నదంటే- పార్టీ నెం 2 (భూమి ఇచ్చిన రైతు) భూసమీకరణ పథకం నిమిత్తం షెడ్యూలులోని ఆస్తిని, ఒప్పందములోని ఇతర నిబంధనలకు లోబడి, ఆ ప్రకారమే మార్పునకు వీలుకాని హక్కులతో ఎ షెడ్యూల్ ఆస్తిని ఇందుమూలముగా పార్టీ నెం 1కు (సీఆర్డీఏ) స్వాధీనము చేయడమైనది. పార్టీ నెం 2 (భూమి ఇచ్చిన రైతు) ఇందుమూలంగా పార్టీ నెం 1కు (సీఆర్డీఏ) సదరు షెడ్యూలులోని ఆస్తిలో ప్రవేశించుటకు, అభివృద్ధి చేయుటకు అధికారము ఇవ్వడమైనది. ఈ ఒప్పందం 18వ పాయింటులో ఏముందంటే%--% పార్టీ నెం 2 (భూమినిచ్చిన రైతు) షెడ్యూలులోని ఆస్తిపై అభివృద్ధి పనులను ఆపమని కోరకూడదు. అలాగే ఒప్పందంలోని ఏ షరతులనైనా పార్టీ నెం 1 (సీఆర్డీఏ) ఉల్లంఘిస్తే చట్టం కింద అర్హమైన నష్టపరిహారాలను పొందుటకు అర్హులై ఉంటారు. జగన్ రెడ్డి మూడు రాజధానులపై మళ్లీ తేవాలని అనుకుంటున్న కొత్త చట్టానికి కూడా ఒప్పందంలోని ఇవే షరతులు వర్తిస్తాయని గుర్తుంచుకోవాలి. దేశం మొత్తం వ్యతిరేకించిన మూడు సాగు చట్టాలను వెనక్కి తీసుకున్న మోదీ ప్రభుత్వ స్ఫూర్తి జగన్ రెడ్డి ప్రభుత్వంలో మచ్చుకి కూడా కనిపించకపోవడం శోచనీయం. ఆ విజ్ఞతే వుంటే రాజధానులపై మరో సమగ్ర చట్టం తెస్తానన్న ప్రకటన చేసేవారే కాదు.

# పార్లమెంటు ఎవరి జేబు సంస్థ?



'పార్లమెంట్ సమావేశాల్లో మేము అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. ప్రతిపక్షాలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తాం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే ముందు విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఆయన ఈ విధంగా ప్రకటించిన కొద్దిసేపటి తర్వాత పార్లమెంటులో సాగుచట్టాలను వెనక్కు తీసుకునే బిల్లును ప్రభుత్వం కేవలం నాలుగు నిమిషాల్లో ఆమోదింపచేసింది. దాదాపు ఏడాది పాటు అన్నదాతల నిరసన ప్రదర్శనలకు, 750 మంది రైతుల మరణాలకు, అనేక దురదృష్టకరమైన సంఘటనలకు కారణమైన సాగుచట్టాలను ఉపసంహరించుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఎందుకు తీసుకుందో తెలుసుకునే హక్కు పార్లమెంట్‌కు లేకుండా పోయింది. 'ప్రధానమంత్రే ఈ చట్టాలను వెనక్కు తీసుకున్నారు కదా, ఇంకా చర్చ అవసరం ఏమిటి?' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లోద్ జోషి అన్నారు. ప్రధానమంత్రి సభానాయకుడన్న విషయం కూడా ఆయన మరిచి పోయినట్లు కనపడుతోంది. ఒక సభానాయకుడిగా ఉన్న వ్యక్తి తాను తీసుకున్న నిర్ణయాల గురించి సభకు వివరించడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? సభలో కాకుండా కీలక నిర్ణయాలను సభ వెలుపలే ఎందుకు ప్రకటిస్తున్నారు? గతంలో దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి విధాన నిర్ణయాలపై అయినా, మరే ఇతర కీలక పరిణామం జరిగినా ప్రధానమంత్రి స్వయంగా వచ్చి సభకు వివరించేవారు. దేశంలో అత్యంత కీలకమైన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పుడు నాటి ప్రధాని పివి నరసింహారావు స్వయంగా వచ్చి సభకు ఎన్నోసార్లు ప్రభుత్వ వైఖరిని వివరించారు. చంద్రశేఖర్, ఆడ్వాణీ, హరికిషన్ సింగ్ సూర్జిత్‌లను తన నివాసానికి పిలిపించి చర్చించారు. నూతన పారిశ్రామిక విధానం గురించి ఆయనే నేరుగా చర్చలో జోక్యం చేసుకుని సభకు వివరించారు. వాజపేయి కూడా ఇదే సంప్రదాయాన్ని అనుసరించారు. లోక్‌పాల్ బిల్లు గురించి ఆయన సభకు వివరించారు. రాజకీయాల్లో ప్రమాణాలు ఏ విధంగా దిగజారుతున్నాయో తెలుసుకోవాలంటే గతంలో నేతలు ఏ విధంగా ప్రవర్తించారో, ఇప్పుడు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో పరిశీలిస్తే సరిపోతుంది. రాజ్యాంగ దినోత్సవం రోజు రాజ్యాంగం గురించి మాట్లాడకుండా రాజకీయాల గురించి మాట్లాడి, వారసత్వ విధానాలను విమర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల ముందు జరిగిన అఖిలపక్ష సమావేశానికి కూడా హాజరు కాలేదు. అఖిలపక్ష సమావేశంలో సాగు చట్టాలతో పాటు అందుకు సంబంధించి అనేక అంశాలు ప్రస్తావనకు వస్తాయని ఆయనకు తెలుసు. సాగుచట్టాలపై అఖిలపక్ష సమావేశంలో తన వైఖరిని వివరించేందుకు ఇష్టపడని వ్యక్తి పార్లమెంట్‌లో వివరించే అవకాశం లేదని అందరికీ తెలుసు. ఈ చట్టాలపై చర్చ జరిగితే అనేక అంశాలు ప్రస్తావనకు వస్తాయి. నిరసన ప్రదర్శనల్లో పాల్గొని మరణించిన 750 మంది రైతుల విషయమే కాదు, మద్దతుధరకు చట్టబద్ధత, లఖీంపూర్ ఖేరీ ఘటన మొదలైన వాటి గురించి ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. వాటికి జవాబులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడాలి? సాగుచట్టాల ఉపసంహరణ ఘనతను పొందడానికి, తాము రైతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధమని సభాముఖంగా చెప్పేందుకు కూడా ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో అర్థం కావడం లేదు. ఈ చట్టాలను వెనక్కు తీసుకున్న తర్వాత ప్రభుత్వం ఒక రకంగా ఆత్మరక్షణలో పడినట్లు అర్థమవుతోంది. మన రాజకీయ పార్టీల్లో ఒక విచిత్రమైన వ్యవహార శైలి కనపడుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు పార్లమెంటరీ ప్రమాణాలు, రాజ్యాంగ పవిత్రత గురించి గుర్తు చేసేవారు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ విధంగా ప్రవర్తించారో పెద్దగా గుర్తుండదు. బిజెపి సభ్యులు సంస్కారవంతంగా, సభా మర్యాదలకు అనుగుణంగా ప్రవర్తించారని చెప్పడానికి తార్కాణాలు కూడా పెద్దగా కనపడవు. మొత్తం 15వ లోక్‌సభ అంతా బిజెపి వైఖరి మూలంగా కొట్టుకుపోయింది. బిజెపి ప్రతిపక్షంగా ఉన్నప్పుడే పార్లమెంట్ ఉత్పాదకత విపరీతంగా తగ్గిపోయిందని చెప్పడానికి గణాంక వివరాలు ఉన్నాయి. పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ప్రకారం 2009లో 93 శాతం ఉన్న లోక్‌సభ ఉత్పాదకత, 2013 నాటికి 46 శాతం పడిపోయింది. పార్లమెంట్‌ను రోజుల తరబడి స్తంభింప చేయడం కూడా ప్రజాస్వామ్యంలో భాగమని గతంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న అరుణ్ జైట్లీ, సుష్మాస్వరాజ్ పలుసార్లు ప్రకటించారు. అంతెందుకు? గత ఏప్రిల్ లో ఒడిశా అసెంబ్లీలో లోకాయుక్త సవరణ బిల్లును ఎటువంటి చర్చ లేకుండా నిమిషాల్లోనే ఆమోదించినందుకు బిజెపి సభ్యులు స్పీకర్ పోడియం వైపు చెప్పులు, ఇయర్‌ఫోన్స్, పెన్నులు, కాగితాలు విసిరేశారు. విచిత్రమేమంటే వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ వెల్‌లోకి దూసుకువచ్చి హంగామా సృష్టించారని, కాగితాలు చించి గాలిలో విసిరేశారని 12 మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం ఆశ్చర్యకరం. పైగా వారు క్షమాపణ చెబితే తిరిగి రానిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రకటించారు. నిజానికి చర్చలు లేకుండా బిల్లులను ఆవెూదించినందుకు, ద్రవ్యోల్బణం, పెగాసస్ నిఘా వంటి అంశాలపై చర్చకు డిమాండ్ చేసినా ఒప్పుకోనందుకు ప్రతిపక్షాలు హంగామా సృష్టించాల్సి వచ్చింది. అందువల్ల జరిగిన హంగామాకు ప్రతిపక్షాలు ఎంత కారణమో ప్రభుత్వం కూడా అంతే కారణం. సాగుచట్టాలు తెచ్చినందుకు రైతులకు క్షమాపణ చెప్పిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవే చట్టాలను చర్చ లేకుండా ఆవెూదింపచేసినందుకు పార్లమెంట్‌కు ఏం జవాబు ఇవ్వగలరు? ఆ జవాబు దారీ విధానం లేనందువల్లే ఇవాళ చట్టసభల్లో అనారోగ్యకరమైన వాతావరణం గోచరమవుతోంది. నిజానికి పార్లమెంట్‌లో ఏ చర్చకైనా సిద్ధమని ప్రధానమంత్రి వంటి నేతలు పైకి చెబుతారు కానీ, చర్చలు జరిగితే అనేక అంశాలపై ఇబ్బందికరమైన సమాధానాలు ఇవ్వవలసి వస్తుందని వారికి తెలియనిది కాదు. మరో రెండు నెలల్లో ఉత్తరప్రదేశ్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో పార్లమెంట్ నుంచి తమకు వ్యతిరేక సంకేతాలు వెళ్లడం కూడా వారికి ఇష్టం ఉండదు. అందుకే చర్చలు జరగకుండా చూడడానికే వారు రకరకాల వ్యూహాలు అవలంబిస్తున్నారని అనుకోవడానికి ఆస్కారం ఉన్నది. అందులో భాగవే ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం. గత సమావేశాల్లో చర్చలు లేకుండా బిల్లులు ఆవెూదించి, ప్రతిపక్షాలు చేసిన అన్ని డిమాండ్లను పట్టించుకోకుండా వారిని రెచ్చగొట్టారు. ప్రతిపక్షాలు ఈ ఉచ్చులో పడి బీభత్సం సృష్టించి నేరస్థులుగా ముద్రపడ్డాయి. ఈ సమావేశాల్లో అదే సాకుగా చూపించి 12 మందిని సస్పెండ్ చేశారు. ఇది మరో రెచ్చగొట్టుడు నిర్ణయం. దీనివల్ల ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయి గందరగోళం సృష్టిస్తే, వారిని బయటకు పంపి, తమకు కావల్సిన బిల్లులను ఆమోదింపచేసుకుని ఉభయ సభలను వాయిదా వేసుకునే సౌలభ్యం ఉంటుందని బిజెపి నేతలకు తెలుసు. 245 మంది సభ్యులు ఉన్న రాజ్యసభలో ఎన్డీఏకు 118 మంది సభ్యుల మద్దతు మాత్రమే ఉన్నది. సభలో ఆరు ఖాళీలు ఉన్నాయి. అయితే ప్రతిపక్షాలు, ఇన్నాళ్లు తటస్థంగా ఉంటూ అవసరమైనప్పుడు ఎన్డీఏకు మద్దతునిస్తున్న వారు కలిస్తే కీలక బిల్లుల ఆమోదం కష్టమవుతుంది. అందుకే రాజ్యసభ నుంచి 12 మందిని వ్యూహాత్మకంగా సస్పెండ్ చేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొద్దినెలలుగా కనపడుతున్న మరో అత్యంత కీలక పరిణామం-పార్లమెంటు ప్రధానంగా ఒక అస్వతంత్ర సంస్థగా మారడం. పైకి సభాపతులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నట్లు కనపడినా వారి నిర్ణయాల వెనుక ప్రభుత్వముద్ర స్పష్టంగా కనపడుతున్నది. సభలో చర్చలు అనుమతించడం, సభ్యులను సస్పెండ్ చేయడం మొదలైన అంశాలపైనే కాక, పార్లమెంట్‌లో ఏ ఉన్నతాధికారిని నియమించాలి, మీడియా రాకపోకల్ని ఏ విధంగా పరిమితం చేయాలి, సెంట్రల్ హాలులో ఆంక్షలు ఎలా విధించాలి అన్న నిర్ణయాల వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవడం అంత కష్టం కాదు. గత కొద్ది సంవత్సరాలుగా లోక్‌సభ ప్రెస్ గ్యాలరీ కమిటీని నియమించలేదు. సెంట్రల్ హాలు అక్రిడిటేషన్ సమీక్షకు కమిటీని నియమించి కూడా ఆ కమిటీ చేసిన సిఫారసులపై చర్యలు తీసుకోలేదు. ఇక కరోనా మొదలైనప్పటి నుంచీ ఆ పేరుతో మీడియా రాకపోకల్ని పరిమితం చేశారు. ఇప్పుడు సభ్యులను ఎలాంటి ఆంక్షలు లేకుండా రానిస్తున్నప్పటికీ మీడియాపై ఆంక్షలు మాత్రం కొనసాగిస్తున్నారు. సీనియర్ జర్నలిస్టులను సెంట్రల్ హాలులోకి అనుమతించడం అటుంచి, గ్యాలరీలోకి కూడా పరిమిత స్థాయిలోనే లాటరీ తీసి అనుమతిస్తున్నారు. ఏడాదిన్నరగా మెజారిటీ మీడియాను పార్లమెంట్‌లోకి స్వేచ్ఛగా అనుమతించకుండా, పార్లమెంటేరియన్లను కలుసుకోకుండా ఆంక్షలు విధించడం ప్రమాదకరమయిన పరిణామమని లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి ఇటీవల స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. పార్లమెంట్‌లో కీలక అంశాలపై చర్చ ఉండదు. స్థాయీ సంఘాలకు సంయుక్త పార్లమెంటరీ కమిటీలకు బిల్లులు నివేదించడం అన్న ప్రస్తావనలు విని చాలా కాలమైంది. ప్రభుత్వం ఒక నిర్ణయం ఎందుకు తీసుకుంటున్నదో, ఎందుకు వెనక్కు తీసుకుంటున్నదో తెలిసే అవకాశం లేదు. మీడియాను దూరం పెట్టడం అనేది ఒక సాధారణ విషయంగా మారింది. మనం ఏ సమాజంలో ఉన్నాం?

# పాట విశ్వరూపం గేయ చతుర్ముఖుడు

చీకటిని చీల్చిన వెన్నెల... వెండితెర సిరివెన్నెల...
రాగతాళాల వన్నెల వెన్నెల... పాటకోసం పుట్టినోడు....
పాటల పాలు తాగి పెరిగినోడు... బతుకంతా పాటైనోడు....
సీతారామశాస్త్రి పాటల వేదం... పాట విశ్వరూపం...

జూలూరు గౌరీశంకర్

గేయ చతుర్ముఖుడు
ప్రతి తెలుగు గుండెపై పాటనే తన సంతకంగా చేసి
నిండు నూరేళ్ళు పాటగా మనతోనే ఉండబోతానని
నిన్న వరకూ తన శ్వాసనే మనకాశగా చూపిన
గేయ చతుర్ముఖుడు అందని దూరాలకు
వెళ్ళిపోయిన వేళ ఏమని పాడను
పాటరాజహంస కనరాని దూరాలకెగిరిపోయిన వేళ
ఏ పాట రాసినా ఏడిపించావు
ఉప్పొంగిన హృదయం కురిసిన ఆనందబాష్పాలతోనో



కలతపడ్డ మనసు రూపమై కన్నీటి వరదగానో
పాటకు ప్రాణం పోసి
మాటకు కొత్త ఊపిరులూది
పదంపదంలో తొణికిసలాడే జీవితసత్యం
లోకం పోకడనతి నిశితంగా చూసే నైజం
తెలుగు పాటకు రెండు కళ్ళుగా చేశావు
ఎవ్వరైనా బ్రతుకుబాటలో చవిచూడక తప్పని
సుఖదుఃఖాల జాడలను నీ మనసు అద్దంలో
చూపించినట్టుగా
పాటలెన్నో మాకు అందించినావు
నీ పాటనూ నువ్వే రాసుకున్నావు
మౌనరాగాలు సైతం మాట్లాడుకున్నట్టు
ఈ వేళలో నీవు ఏంచేస్తువుంటావోనని
వలపుగీతమే రాసినా
సామజవరగమన అని చిలిపి గేయాన్ని చేసినా
నీకు మాత్రమే చెందు పాట నేదారినైనా
నడిపించి మురిపించు నైపుణ్య కలిమి
ఎక్కడని వెదకను విషాదమే నీ ఉనికైన వేళ
పాట నీ ఆత్మగా చేసుకున్నోడివి
ఎక్కడున్నా ఈ పాట నిను చేరుకుంటుంది
విశ్వమే ఇది మా మాటగా నీకు చెబుతుంది

## డివిజన్‌లో నూతనంగా 01 కేసులు నమోదు - ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో 01 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా కేసులు 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ముదినేపల్లిలో 01 నమోదు అయినట్లు తెలిపారు.

## శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో వైభంగా సాలగ్రామ పుజాలు



గుడివాడ : స్థానిక కాకర్లవీధిలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో బుధవారం కార్తికద్వాదశి సందర్బంగా సాలగ్రామ(విష్ణుస్వరూపం)పూజలు వైవభంగా నిర్వహించారు. అలయ అర్చకస్వామి నరసింహచారులు శ్రీకాంత్, శ్రీనివాసచార్యలు శాస్త్రత్సోవంగా పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ దుడ్డు వెంకటేశ్వరరావు(చిన్నా), ఇఓ యర్లగడ్డ వాసు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో ఇద్దరు ఉద్యోగుల సామాగ్రి వితరణ...




బిట్రగుంట డిశంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి :బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో రైల్వే సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ కే శ్రీనివాస్ జన్మదినం సందర్బంగా రైల్వే ఉద్యోగి పైడి చైతన్య చేతుల మీదుగా గ్యాస్ స్టౌ,కేక్, భోజనం గురువారం పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్బంగా ఆదరణ కేంద్రం లో పిల్లలందరు శ్రీనివాస్ కి ఫోన్ ద్వార శుభాకాంక్షలు తెలియజేశారు,అలాగే బియ్యం వితరణ కావలి హుందాయ్ కార్ షోరూమ్ ఎంప్లాయిస్ ఆదరణ కేంద్రం కి తమ జీతం నుండి బియ్యం వితరణ ఇవ్వడం జరిగింది ఈ సందర్బంగా ఎంప్లాయిస్ రాజశేఖర్,చైతన్య మాట్లాడుతూ ప్రతినెల తమవంతు సహాయం అందించగలమని అన్నారు,ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రి రావు ధన్యవాదములు తెలిపారు.

## కుట్టుపల్లి సింహాద్రి కి ఉత్తమ సేవ పురస్కారం



బిట్రగుంట డిశంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య శాఖ నెల్లూరు టౌన్ హాలు నందు ఏర్పాటుచేసిన సమావేశంలో బోగోలు మండలం, ముంగమూరు ఎయిడ్స్ రోగుల ఆదరణ కేంద్రం మరియు భవాని ఎద్యుకేషనల్ సొసైటీ డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకి నెల్లూరు జిల్లాజాయింట్ కలెక్టరు గణేష్ కుమార్ గారి చేతులమీదుగా "ఉత్తమ సేవా పురస్కారం" అందజేశారు. ఈ సందర్బంగా సింహాద్రి రావు మాట్లాడుతూ 2 దశాబ్దాల కాలంగా ఎయిడ్స్ రోగులకు సేవలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి గారు, జిల్లా ఎయిడ్స్ నోడల్ అధికారి రమాదేవి గారు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 1: గన్నవరం కు చెందిన బొమ్మిశెట్టి భారతికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా త్వరితగతిన లక్ష రూపాయలు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీగారికి, సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



కావలి, డిసెంబర్ 1, ప్రజా పాలన ప్రతినిధి: సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేసినప్పుడే పేదల సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 6వ సచివాలయంలో 7, 8,9 వార్డులకు సంబంధించి సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం దిశగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క సచివాలయంలో హెల్త్ సెంటర్, ఆర్ బి కే సెంటర్, ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా జరిగే విధంగా చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ భారతదేశంలోనే ప్రాచుర్యం పొందిందని అన్నారు. సచివాలయంలో ఉద్యోగులు, వాలంటీర్లు అందరూ కలిసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఉద్యోగులు ప్రతి పనిని బాధ్యతగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శివారెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి నారాయణ, కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జని గర్ల మహేంద్ర యాదవ్, శివ కుమార్, తోట హరి, కలగయ్య, సాహుల్ హమీద్ ,నాగా చారి పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల నాని కి పీ డీ ఎస్ యూ వినతి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంకు చెందిన నాలుగు వందల కోట్ల రూపాయలను ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బదలాయించవద్దని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర ప్రతినిధి బృందం బుధవారం నాడు వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల నాని కి వినతి పత్రం అందజేసింది. ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం నిధులు నాలుగు వందల కోట్ల రూపాయలను ఏపీ ఎస్ ఎఫ్ ఎస్ సీ ఎల్ కు బదలాయింపు చేస్తూ జీవో ఇచ్చిందని మంత్రికి తెలిపారు. పాలక మండలి తీర్మానం లేకుండా జీవో ఇవ్వడం సహేతుకం కాదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్టేట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రభుత్వ బ్యాంక్ కాదు.అలాంటప్పుడు హెల్త్ వర్సిటీ నిధులు ఎలా బదలాయింపు చేస్తారని ప్రశ్నించారు.వర్సిటీ వార్షిక ఖర్చు 68 కోట్ల రూపాయలు అవుతుంది. ప్రభుత్వం ప్రతీ ఏటా కేవలం ఐదు కోట్లు మాత్రమే ఇస్తుందని మంత్రితో పీ డీ ఎస్ యూ నాయకులు అన్నారు.ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్, వర్సిటీ అభివృద్ధి ఇతర అవసరాల కోసం ఆ నిధులను ఉపయోగించకుండా ప్రభుత్వం నాలుగొందల కోట్ల రూపాయలను తీసుకోవడం హేతుబద్ధం కాదు.ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పరిశోధనలు,ల్యాబ్, లైబ్రరీ వసతులు మరింత కల్పించుకోవడానికి ఇకనుండి అవకాశం ఉండదని మంత్రికి తెలిపారు. నాలుగొందల కోట్ల రూపాయలను ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని కోరారు. అనంతరం మంత్రి ఆళ్ళ నాని మాట్లాడుతూ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఆరోగ్య విశ్వ విద్యాలయం నిధులను వర్సిటీ సంక్షేమం కోసం ఖర్చు పెడుతుందని అన్నారు.ప్రభుత్వం నేరుగా వర్సిటీ నిధులు తీసుకోలేదన్నారు.సీఎం దృష్టికి తీసుకెళ్తామని పీ డీ ఎస్ యూ నాయకులకు మంత్రి హామీ ఇచ్చారు. పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రవిచంద్ర,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. భూషణం, రాష్ట్ర నాయకులు కె. నాని, ఎన్ వి. మహర్షి, ఐ. రాజేష్ తదితరులు మంత్రి కి వినతి పత్రం అందజేశారు.

## రక్తదాతలే ప్రాణదాతలు: నగళ్ళ



కావలి డిశంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : రక్త దానం చేసే విద్యార్థులే ప్రాణదాతలు అని మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ కిరణ్ తెలిపారు. బుధవారం శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రక్తదానం పై అవగాహన పెంపొందించుకుని స్పందించిన మా కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థిని, విద్యార్థులు ముందుకొచ్చి రక్తదానం చేయటం శుభ పరిణామం అన్నారు. ఈ బ్లడ్ క్యాంపు ను కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ కిరణ్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడిన వాళ్లం అవుతామన్నారు. ఆపదలో ఎన్నో ప్రాణాలను కాపాడే వైద్యులు దేవుళ్లు అయితే ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణం నిలబెట్టిన వారు కూడా దేవుళ్లతో సమానమే అన్నారు. విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేయటం మాకు చాలా ఆనందాన్ని ఇచ్చిందని వారందరికీ కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. రక్తదానం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నేతన్నలకు తక్షణ సాయం అందించండి

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర



చీరాల(ఒంగోలు) : ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన, నష్టపోయిన చేనేతలకు చేయూతను అందించాలని, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వర్షాల వలన జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నేతన్నలకు నష్టపరిహారాన్ని అందించాలని, దేవాంగ కార్పొరేషన్ పర్సనల్ ఇంచార్జ్ చినబాబు తో కలసి, మంగళగిరిలోని హ్యాండ్లూమ్ మరియు టెక్స్టైల్ కమిషనర్ కార్యాలయంలో, జెడి నాగేశ్వరరావు కి విజ్ఞాపన పత్రం అందించటం జరిగిందని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా, వివిధ జిల్లాల్లో చేనేత వృత్తిని జీవనోపాధిగా, జీవిస్తున్న వేలమంది నేతన్నల వర్షాలు, వరదలు కారణంగా నెల రోజుల నుండి పనిచేయలేని పరిస్థితి, మరియు మగ్గం గుంటల్లో నీరు చేరి, మగ్గం నేయలేని పరిస్థితుల్లో,నేతన్నల జీవనం గడవక ఇబ్బందులు పడుతున్నారు.మగ్గం గుంటల్లో నీరు చేరడం వలన, మగ్గం పైన ఉన్న పడుగు నూలు ,పట్టు నేయడానికి పనికిరాని విధంగా నూలు,పట్టు పాడవడం వలన మరియు పనిసాగక పోవడం వలన, ఆర్థికంగా రెండు విధాలుగా నష్ట పోయారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, నేతన్నలను హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ నుండి వారిని ఆదుకోవాలని,వారికి తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని హ్యాండ్లూమ్ మరియు టెక్స్టైల్ జెడి నాగేశ్వరరావు లని, దేవాంగ వెల్ఫేర్, డవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున కోరడం జరిగిందని అన్నారు.

## గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్ బత్తుల దేవానంద్



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న శాఖా గ్రంధాలయాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆకస్మిక తినిఖీ చేశారు. లైబ్రరీలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. అవసరమైన పుస్తకాల గురించి గ్రంధాలయ అధికారి రమాదేవి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయ ఆధీనంలో ఉన్న షాపులను పరిశీలించారు. అద్దె బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించాలని అద్దె దారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిన్నర రూపాయల వ్యయంతో త్వరలో పుస్తకాలను కొనుగోలు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పీర్ అహమద్ మాట్లాడుతూ స్థానిక శాఖ గ్రామాధాలయం లో దాదాపు 30వేలకు పైగా పుస్తకాలు ఉన్నాయన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు త్వరలో కొనుగోలు చ్చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం నాయకులు నరసింహారావు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి బాధితులకు రోటరీ చేయూత

### -ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ



చీరాల(ఒంగోలు) : ఎయిడ్స్/ హెచ్ఐవి బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, రోటరీ సామాజిక భవనం నందు జయంతిపేట, మరియమ్మపేట లోని 10 మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు రూ.12,000/-లు విలువగల 11 రకాల పౌష్టికాహారం ప్యాకెట్స్ కిట్స్ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ,కోశాధికారి బి.బాల గోకుల్ కుమార్,యం.వి.రామారావు, చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సి ఇ వో వలివేటి మురళీకృష్ణ, చీరాల కృష్ణమూర్తి, హెచ్ ఐ వి బాధితులు, వారి సహాయకులు, మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## మాగుంట కుటుంబం సేవలు స్ఫూర్తిదాయకం



ఒంగోలు : స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, వారి బాటలో నడుస్తూ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వారి తనయులు మాగుంట రాఘవరెడ్డి చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు, ప్రజా సేవ ప్రశంసనీయమని, బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ రాష్ట్ర అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లా బాషా అన్నారు.ఒంగోలు పి వి ఆర్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరిగిన, మాగుంట సుబ్బరామరెడ్డి 26వ సంస్మ రణ సభలో పాల్గొని, స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వర్గీయ మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.మాగుంట వారి కుటుంబం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రజల సేవలో తమ జీవితాలను అంకితం చేయటం అభినందనీయమని అన్నారు.

## మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డికి నివాళులు



కావలి, డిసెంబర్ 1, ప్రజా పాలన ప్రతినిధి:మాజీ పార్లమెంటు సభ్యుడు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా బంధు వారం వమాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సూచన మేరకు కావలి పట్టణ ట్రంక్ రోడ్డులో శివ ట్రావెల్స్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలవెల్లి పద్మనాభరెడ్డి , అనుమలశెట్టి శివ ,బత్తుల నాగేశ్వరరావు,%బా%. సుబ్రమణ్యం, షేక్ రఫీ, ఏటూరి శివ,%ఖ%.గోపికృష్ణ,అప్పల కళ్యాణ్ చక్రవర్తి,మెట్టు శివయ్య, తిరుమల రెడ్డి, పాల్గొన్నారు.

## కార్తీక వనసమారాధన



గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి డిసెంబర్ 1:బాపులపాడు మండలం శేరినర్సనపాలెం లో హనుమాన్ జంక్షన్ పోలీసులు ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన. అయ్యప్ప దీక్షాపరులు పోలీసులు మీడియా ప్రతినిధులు హాజరయ్యారు . హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్సిపెక్టర్ కె. సతీష్ నూజివీడు సిఐ ఎం వెంకటనారయణ ఎస్.ఐలు గౌతమ్ కుమార్ ఉషారాణి సర్పంచ్ అడపా అంజిబాబు అడపా యుగంధర్ రావు (దేవులబాబు) పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తేదేపా ఆడపడుచుల ఆత్మగౌరవ సభ



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 1:విజయవాడ రూరల్ నున్న గ్రామంలో గన్నవరం నియోజకవర్గం తేదేపా ఆధ్వర్యంలో అడపడుచుల ఆత్మగౌరవ సభ.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్ ఎల్ సీ బచ్చుల అర్జునుడు వైకాపా రాక్షస పాలనలో మహిళలకు జరుగుతున్న అవమానాలకు, వివక్షత పై అవగాహన కల్పించడానికే మహిళ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నాం.మహిళలు దాచుకున్న డబ్బులు కాజేసిన ముఖ్యమంత్రి ని మహిళలే రాబోయే కాలంలో బుద్ది చెపుతారు.గన్నవరం శాసన సభ్యుడు బాషా అభ్యంతరకరం, రాష్ట్ర ప్రజలందరు మంత్రులు ఎమ్ ఎల్ ల బాషపై చర్చించుకుంటున్నారు.మధ్య పాననిషేధం పై మడమ తిప్పిన రాష్ట్ర ప్రభుత్వం పై త్వరలో మహిళలే తగిన సమాధానం చెపుతారు అని తెలిపారు.

# ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుంది : నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డా. రాజీవ్ కుమార్





గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 1: గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామం లో ఆరోగ్యం, రైతుకు ఆదాయం చేకూర్చేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందని అందుకే అందరూ ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డా. రాజీవ్ కుమార్ అన్నారు. బుధవారం బత్తుల సతీష్ రెడ్డి పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని నీతి ఆయోగ్ బృంద సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డా. రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రైతులు ముఖ్యంగా యువ రైతులు ప్రకృతి వ్యవసాయ బాట పట్టడం శుభపరిణామమన్నారు. గ్రామంలోని మిగిలిన రైతులు కూడా సతీష్ రెడ్డి స్ఫూర్తిగా తీసుకుని ప్రకృతి వ్యవసాయం వైపు మరలడం అభినందనీయమన్నారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా సాగు ఖర్చు తక్కువగా ఉండడమే కాక అధిక ఆదాయం లభిస్తుందని, నీరు వృధా, పర్యావరణ పరిరక్షణ, వాయుకాలుష్యం నివారణతో పాటు కుటుంబ ఆరోగ్య సంరక్షణ ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతని ఇస్తున్నదని, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ వంటి తదితర మరో 4 రాష్ట్రాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు కేంద్రప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. వీరపనేనిగూడెం రైతులే కాక చుట్టుపక్క ప్రాంతాలలోని గ్రామాల రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేలా అవగాహనా కలిగించాలన్నారు రైతు బత్తుల సతీష్ రెడ్డి మాట్లాడుతూ తాను బి.ఎస్సీ కంప్యూటర్స్ అనంతరం వ్యవసాయంపై అభిరుచితో వ్యవసాయ రంగం వైపు వచ్చానన్నారు. తనకు 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని, ప్రకృతి వ్యవసాయం మీద మక్కువతో మొదటి సంవత్సరం ఒక ఎకరం వరి సాగుచేశానన్నారు. సాగు లో ఘన, ద్రవ జీవామృతాల వినియోగంతో సాగు ఖర్చు తక్కువ అయిందన్నారు. మళ్లీ రెండున్నర ఎకరాలలో ప్రకృతి వ్యయసాయంతో వరి పండిస్తున్నానన్నారు. ద్రవ జీవామృతాన్ని మొదట్లో ఆవు పేడ, గో మూత్రం, బెల్లం వంటి వాటితో తయారు చేసేవారమని, తరువాత బెల్లం స్థానంలో తాటి విత్తనాల వినియోగంతో సాగు ఖర్చు తగ్గిందన్నారు. ప్రకృతి వ్యవసాయం కారణంగా భూసారం కూడా పెరుగుతుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ గ్రామంలోని రసాయనిక వినియోగం చేసిన పొలాల వరి పూర్తిగా వాలిపోయి ఎకరానికి 6 నుండి 7 బస్తాల పంట నష్టం వచ్చిందన్నారు. అదే ప్రకృతి వ్యవసాయం చేపట్టిన తన పొలంలో మొక్కలు వాలలేదని, తమకు 1 నుండి 2 బస్తాల పంట నష్టం మాత్రమే జరిగిందని తెలిపారు. తమ పొలంలో 45 రోజుల వ్యవధితో సాగయ్యే 18 రకాల వాణిజ్య, చిరు ధాన్యాల పంటలు కూడా పండిస్తున్నానని బృందం సభ్యులకు తెలియజేసారు. బత్తుల సతీష్ రెడ్డి ప్రక్క పొలం రైతు బుజ్జుల వేమారెడ్డి తనకు 6 ఎకరాల పొలం ఉందని తాను సతీష్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తి తో ప్రస్తుత సంవత్సరం ఒక ఎకరంలో ప్రకృతి వ్యవసాయంతో వరి పండిస్తున్నానని బృందం సభ్యులకు తెలియజేసారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా మామిడి పండించిన దేవిరెడ్డి ముక్తా రెడ్డి పొలాన్ని పరిశీలించి సాగు, దిగుబడి వివరాలను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. దేవిరెడ్డి ముఖ్తా రెడ్డి మాట్లాడుతూ తనకు 5 ఎకరాల పొలం ఉందని, రెండున్నర ఎకరాల పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో మామిడి పంట వేసానన్నారు. గతంలో రసాయానికి ఎరువుల వినియోగ సమయంలో ఎకరానికి 30 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని, ప్రకృతి వ్యవసాయం తో సాగు చేపట్టిన ప్పటి నుంచి ఎకరానికి 46 వేళా రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. నీతి ఆయోగ్ ప్రత్యేక కార్యదర్శి డా. కె.రాజేశ్వరరావు, సీనియర్ అడ్వైజర్ డా. నీలం పాటిల్ , అడ్వైజర్లు సిహెచ్. పి . శరత్ రెడ్డి , అవినాష్ మిశ్రా, సీనియర్ అసోసియేట్ సంజిత్ కుమార్ , యంగ్ ప్రొఫెషనల్ మన్ ప్రీత్ కౌర్, వైస్ చైర్మన్ అదనపు ప్రైవేట్ కార్యదర్శి శివమ్ తాతియా, రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్ కుమార్, రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి జి.ఎస్.ఆర్. కె.ఆర్. విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కమీషనర్ సిహెచ్. అరుణ్ కుమార్, జిల్లా కలెక్టర్ జె.నివాస్, రైతు సాధికార సంస్థ సి.ఈ.ఓ. రామారావు, జాయింట్ కలెక్టర్లు డా. కె. మాధవీలత, ఎల్. శివశంకర్, విజయవాడ సబ్ కలెక్టర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ఆర్డీఓ కె. రాజ్యలక్ష్మి, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఏంటో బోండా ఉమా నగర ప్రజలకు వివరించాలి

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ప్రజా సంక్షేమంపై టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే నవ్వొస్తుందని వైఎస్సార్ సీపీ నాయకులు ఇసరపు రాజారమేష్, మోదుగుల గణేష్, ఉమ్మడి వెంకట్రావు, అలంపూర్ విజయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా చేసిన వ్యాఖ్యలను బుధవారం వారు తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల చంద్రబాబు హయాంలో, రెండున్నరేళ్ల సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో సెంట్రల్ నియోజకవర్గంలో జరిగిన సంక్షేమంపై వాస్తవ లెక్కలను ఎప్పుడైనా ప్రజల ముందు పెట్టడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. అభివృద్ధిపైన గానీ, అవినీతిపైన గానీ ఒక్కో అంశంపై ప్రజల సమక్షంలోనే కూలంకషంగా మాట్లాడదామన్నారు. ఖర్చు చేసిన నిధులు, దుర్వినియోగమైన తీరు, సంక్షేమంలో జన్మభూమి కమిటీల వాటా, అవినీతిలో ఎవరిపాత్ర ఎంత అనే అంశాలపై ప్రజాక్షేత్రంలోనే మాట్లాడదామన్నారు. చంద్రబాబు అండతో ఐదేళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు తీరని అన్యాయం చేసిన బోండా ఉమా ఏ మొహం పెట్టుకుని డివిజన్ కార్యక్రమాలు పెడుతున్నారో అర్థం కావడం లేదని వైసీపీ నాయకులు అన్నారు. బోండా ఉమామహేశ్వరరావు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి ఒరగబెట్టిందేమీ లేదని సంక్షేమాన్ని కూడా పూర్తిగా అటకెక్కించారని అన్నారు. కనుకనే తమ నాయకుడు మల్లాది విష్ణు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక విమర్శలు గుప్పిస్తున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గ అభివృద్ధి గురించి మట్లాడే నైతిక హక్కు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనాడో కోల్పోయారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతో పోలిస్తే కనీసం పదిశాతం అభివృద్ధి పనులు కూడా చంద్రబాబు హయాంలో బోండా ఉమా చేపట్టలేదని విమర్శించారు. ఒక్క విద్యా దీవెన, వసతి దీవెనలోనే నియోజకవర్గంలో రూ.12 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇందులో 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ. 7.22 కోట్లు., 2020-21 ఆర్థిక సంవత్సానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 4.48 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. ఇలా ప్రతి సంక్షేమ పథకానికి ఖర్చు చేసిన నిధుల వివరాలు అణా పైసలతో సహా లెక్కలు చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కానీ తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం చెప్పుకోలేక.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై బోండా ఉమామహేశ్వరరావు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ధైర్యం ఉంటే టీడీపీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై లెక్కలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంతేగానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



కావలి డిశంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి :రూరల్ మండలంలోని అన్నగారి పాలెం లక్ష్మీపురం, వెంకటేశ్వరపురం గ్రామ పంచాయతీలలో బుధవారం స్వయంకృషి రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మత్యకారుల కు అవగాహన సదస్సు యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ , సి ఎ డి ఎం ఇ ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ తరఫున కావలి మండలంలోని 10 తీరప్రాంత గ్రామాల్లో యు ఎన్ ఐ సి ఇ ఎఫ్ , సి ఎ డి ఎం ఇ సహకారంతో చేపడుతున్న అని సెక్రెటరీ శ్రీలత వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రళయకావేరి సీనయ్య వాలంటీర్లు వెంకటేశ్వర్లు పురం కాపు కోడూరు రమణయ్య వావిళ్ళ వెంకటేశ్వర్లు శ్రీ రామయ్య బత్తిన తిరుపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సంక్షేమమే ఎ.ఐ.టి.యు.సి.లక్ష్యం - బత్తుల శ్యామ్యూల్



చీరాల(ఒంగోలు) : కార్మికుల శ్రేయస్సు, వారి సంక్షేమమే లక్ష్యం గా ఎ ఐ టి యు సి ఆవిర్భవించిందని ఎ ఐ టి యు సి నాయకులుబత్తుల శ్యామ్యూల్ అన్నారు. చీరాల అంబేద్కర్ భవన్ లో ఏ ఐ టి యు సి నియోజక వర్గ స్థాయి మూడవ సభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, 1920 వ సంవత్సరం లో ఆవిర్భవించిన ఏ ఐ టి యు సి., ఆవిర్భవించిన రోజు నుండి నేటి వరకు శ్రామిక, కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని పోరాటం చేసిందన్నారు. ఆ పోరాటాల ఫలితమే శ్రామిక, కార్మికులకు పలు చట్టాలు ఆచరణలోకి వచ్చాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు, ఆయాలకు నెలల తరబడి జీతభత్యాలు నేటికి పెండింగ్ లో పెట్టారని,. జీతాలు రాక అప్పులు ఇచ్చే వారు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసి నిరుద్యోగాన్ని పెంచుతోన్న విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తే రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. తొలుత పుర వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నాయకులు బత్తుల శామ్యూల్, అచ్యుతుని బాబురావు, మేడా వెంకట్రావు, సి పీ ఎం పార్టీ నాయకులు వసంతరావు, దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని బీసీ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



నరసాపురం, డిసెంబరు1 (ప్రజాపాలన ప్రతినిధి) : డాక్రా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చెయ్యాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి డి.ఆర్.డిఏ, వైయస్సార్ క్రాంతిపథకంశాఖ పిడి కె.శ్రీనివాసరావు, ఏపిఎంలు, ఆర్పిలు, సిసిలతో ఆయన సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో శాసనసభ్యులు డిఆర్డిఏ శాఖ అధికారులకు, సిబ్బందికి పలుసూచనలు చేశారు. ప్రతి గ్రూపు క్రమం తప్పకుండా మీటింగు నిర్వహించి పొదుపులు, అప్పులు రికవరీచేసి అన్ని గ్రూపులు ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతిగ్రూపుకు బ్యాంకు, శ్రీనిధి ద్వారా రుణాలను అందించి వారికి సుస్థిర జీవనోపాధిలను, వ్యాపార అభివృద్ధికి ఏర్పాటు చేయాలని సూచించారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత నరసాపురం మండలంలో 393, మొగల్తూరు మండలంలో 252 కొత్త గ్రూపులను ఏర్పాటు చేసినట్లు డిఆర్డిఏ పిడిని అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్ బీమా క్లైమ్ పెండింగ్ ఉన్న వాటిపై ఆరాతీశారు. అభయహస్తం పథకం ఆగిపోయిందని ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నారని, అభయహస్తం పథకం ఆగిపోలేదని పూర్తిస్థాయిలో అమల్లోఉందని దుష్ప్రచారాలు నమ్మవద్దని శాసనసభ్యులు ప్రజలను కోరారు. జగనన్న తోడు ద్వారా ఇంకా ఎవరికైనా రుణాలు అవసరమైనట్లయితే దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. ఆసరా పథకంపై వివరాలను డిఆర్డిఏ పిడిను ఆరాతీశారు. ఈసమావేశంలో ఎంపీడీఓ యన్.వి.యస్. ప్రసాద్ యాదవ్, ఏపీఎం పి. పద్మ, సుదర్శనరావు, మొగల్తూరు, నరసాపురం మండల జడ్పీటీసీలు, ఎంపీపీలు, మెప్మా అధికారులు, లేస్ పార్క్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం




పొన్నూరు డిసెంబర్1 (ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలో ని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఏపీ సీఎం కప్ మండల లెవెల్ టోర్నమెంట్, సెలక్షన్ ఆటల పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఎంపీపీ, జడ్పిటిసి భవనం పద్మ లీల, కర్లపూడి రమేష్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. బాక్సింగ్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులను కాసేపు ఆటలు ఆడించి ఆనందం వ్యక్తం చేశారు. పొన్నూరు మండలం పేరుప్రఖ్యాతులను రాష్ట్రస్థాయిలో తీసుకొచ్చేందుకు విద్యార్థులు పట్టుదలతో విజయం సాధించాలని వారు కోరారు. కబడ్డీ, కోకో , వాలీబాల్, బాక్సింగ్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపీడీవో అత్తోట దీప్తి, ఎంఈఓ శోభా చంద్, దండమూడి సర్పంచ్ వంశీ రెడ్డి , మండల కార్యాలయం సూపరింటెండెంట్ శేషమాంబ, పాఠశాల హెచ్ ఎం, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

## క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలి



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి )పట్టణంలోని ఆది ఆంధ్ర కాలనీలో ఉన్న బేతెస్తా తెలుగు బాప్టిస్ట్ చర్చిలో బుధవారం తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక నియోజకవర్గం సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేము మాణిక్యరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులపై జరిగుతున్న దాడులను ఎదుర్కొని వారికి రక్షణగా ఉండేందుకు ఈ వేదికను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక చర్చి పాస్టర్ బండారు జాకబ్ ప్రసన్న కుమార్ ను నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ప్రసన్న కుమార్ కు అందజేశారు. తొలుత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యం, పట్టణ అధ్యక్ష కార్యదర్సులు శిఖామణి, జోనాతాన్ తో పాటు నియోజకవర్గ పరిధిలోని పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులుగా సాతులూరి బసవయ్య కు నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్




చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) నరసరావుపేట పట్టణంలో జరిగిన మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశంలో గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులుగా చిలకలూరిపేట కు చెందిన సాతులూరి బసవయ్యను మాలమహానాడు గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులుగా నియామక పత్రాన్ని రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మరియు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ గారి చేతుల మీదుగా అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా గోళ్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను మాల ఉద్యోగస్తులను మాల విద్యార్థులను మహిళలను చైతన్య పరిచే మంచి పోరాటానికి కలసిరావాలని అంతేగాక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భావ జాలంతో పనిచేస్తూ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీల పిలుపు మేరకు బసవయ్య పనిచేయాలని పిలుపునిచ్చారు. నియామక పత్రం అందచేసేటప్పుడు తనతో ఉన్నవారిలో గుంటూరు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దారా హేమప్రసాద్ గుంటూరు జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ గోదా బాలా వినుకొండ చిలకలూరిపేట సత్తెనపల్లి నరసరావుపేట నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు




నరసాపురం, డిసెంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం నర్సాపురం మండలం న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక రుస్తుంబాధలోని బెతెస్థ లెప్రసీ హాస్పిటల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయ సేవాసంస్థ రిటైనర్ న్యాయవాది నార్నే శ్రీనివాసరావు, ప్యానల్ న్యాయవాది యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్ లు పాల్గొని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు న్యాయసేవా సంస్థ ఉచిత న్యాయసహాయం అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు చట్టాలపై ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూడరాదు




పొన్నూరు డిసెంబర్1 (ప్రజా పాలన ప్రతినిధి) : ప్రభుత్వ వైద్యశాల డాక్టర్. రత్న రాజు. అనుకోని విధంగా అనేక కారణాలతో ఎయిడ్స్ సోకిన వారిని ప్రేమతో ఆదరించాలని నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రత్న రాజు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గ్రామ సిరి వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ర్యాలీ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రత్న రాజు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, దాని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని వారితో మెలగాలని దాన్ని నివారించేందుకు గ్రామ సిరి కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏపీ కోర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఇంచార్జ్ ధర్మరాజు జయ వాని, రమేష్ అక్కయ్య, ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య సిబ్బంది డి సుకన్య, బిఎల్ సుష్మా, బి లక్ష్మీ సుష్మా, పీ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ప్రభుత్వ పథకాలపై ముమ్మర ప్రచారం



పొన్నూరు డిసెంబర్1 (ప్రజా పాలన ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాసంక్షేమ పథకాల లో భాగంగా నవరత్నాలు అమలుపై పొన్నూరు పట్టణంలో ఆయా సచివాలయ సిబ్బంది ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. రాధ ఆదేశాల మేరకు వార్డు సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి పథకాల అమలు తీసుకోవలసిన కార్యాచరణపై ఇంటి యజమానుల వివరాలు సేకరిస్తున్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, పెన్షన్లు తదితర పథకాలపై ప్రజలకు వివరిస్తూస్తున్నారు. ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా సచివాలయ సిబ్బంది కృషి చేస్తున్నారని కమిషనర్ ఎన్. రాధా వివరించారు.

# భయపెడుతున్న ఒమిక్రాన్.. అప్రమత్తతే మందు



భయపడి జాగ్రత్తలు మానేయడమా? జాగ్రత్త పడుతూ భయాన్ని వీడటమా? ఎప్పుడైనా రెండోదే అనుసరణీయం! మనం మరింత జాగ్రత్త పడాల్సిన సమయం వచ్చింది. కరోనా మూడో అల రాక, ఉధృతి వంటివన్నీ మనం?మన ప్రవర్తన మీదే ఆధారపడి ఉంటాయని వైద్యులు, శాస్త్రవేత్తలు చెబుతున్న మాటలు, హెచ్చరికలను తీవ్రంగా పరిగణించాల్సిన తరుణమిది. సరికొత్త వైవిధ్యాలతో కోవిడ్ మళ్లీ కోరలు చాస్తోంది. ఐరోపాలో కేసుల సంఖ్య, మరణాల రేటు రమారమి పెరిగింది. రష్యాతో పాటు ఉక్రెయిన్, బ్రిటన్, రుమేనియా తదితర దేశాల్లో కరోనా కలత సృష్టిస్తోంది. రష్యాలో 24 గంటల్లో 1100 మందిపైనే మరణించడంతో అన్నీ మూసేసి, పది రోజుల వేతనంతో కూడిన సెలవును ప్రకటించారు. చైనాలో కొత్త కేసులు పెరుగుతున్న తీరుకు ఆందోళన చెందిన ప్రభుత్వం నలభై లక్షల జనాభా కలిగిన వాయవ్య ప్రావిన్స్ గన్సు రాజధాని లాన్‌జువో నగరంలో సంపూర్ణ లాక్‌డౌన్ విధించింది. నగరంలోకి రైళ్లు, విమానాలను పూర్తిగా నిలిపివేసింది. కోవిడ్?19 వైరస్ కొత్త వైవిధ్యం ఏవై.4.2 కేసులు భారత్‌లోనూ బయటపడ్డాయి. కర్ణాటకలో ఈ కేసుల్ని నిర్ధారించి, అధికారికంగా ప్రకటించారు. కేసులు పెరుగుతున్నట్టు వైద్యారోగ్య నిపుణులు ప్రకటించారు. ఈ వైరస్ బారినపడ్డ వారిని గుర్తించి, ప్రాథమిక, ద్వితీయ ప్రభావితులపై పరిశోధనలకు నమూనాలను ఇప్పటికే ప్రయోగశాలలకు చేర్చారు. ఇది డెల్టా ప్లస్ రకానికి చెందిన సరికొత్త వైవిధ్యం. దీని ప్రభావంపై జరుగుతున్న పరిశోధన ఫలితాలను బట్టి ఇదెంత ప్రమాదకారి? వైరస్ వ్యాప్తి, వ్యాధి విస్తరణ? తీవ్రత! వంటివి నిర్ధారిస్తారు. లోగడ బి.1.617 వైవిధ్యం భారత్‌లో సృష్టించిన అలజడి కోవిడ్?19 రెండోఅల ఉధృతిలో మనమంతా కళ్లారా చూశాం! అపార ప్రాణ నష్టం జరిగింది. గత కొంతకాలంగా మొత్తమ్మీద దేశంలో కేసుల సంఖ్య తగ్గినట్టే కనిపిస్తున్నా... అక్కడక్కడ తగ్గక పోవడం, కేరళ వంటి ప్రాంతాల్లో మళ్లీ పెరగటం ఆందోళన కలిగిస్తోంది. కేరళతో పాటు పొరుగు నున్న కర్ణాటక, తమిళనాడులో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే మరింత అప్రమత్తమయ్యాయి. కేంద్రం కూడా తరచూ రాష్ట్రాలను హెచ్చరిస్తోంది. కోవిడ్ ప్రభావం తగ్గిందనే తలంపుతో అలక్ష్యం చేయొద్దని, పౌరులు కోవిడ్‌కు తగ్గ ప్రవర్తన (సిఎబి)తో కనీస జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది. ఒకటో అల ఉధృతి తగ్గుతున్న క్రమంలో మన నిర్లక్ష్యానికి, సర్కార్ల అలసత్వానికి తగిన మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. రెండో అలలో పెరిగిన ఉధృతి, జరిగిన ప్రాణ నష్టం అనుభవాల్ని గుణపాఠంగా గ్రహించి అప్రమత్తంగా ఉండాల్సిన సంధికాలపు సందర్భమిది. ప్రభుత్వాలు నిర్ణయాల పరంగా, వైద్య విభాగం సన్నద్ధతపరంగా, పౌరసమాజం స్వీయ నియంత్రణతో వ్యవహరించాలి. రాగల ప్రమాద ఆస్కారాన్ని తగ్గించాలి. ఇది మనందరి ఉమ్మడి కర్తవ్యం! అక్కడక్కడ కోవిడ్ కేసులు పెరుగుతూ, కొత్త వైవిధ్యాలు పొడచూపుతున్న ఈ సమయంలోనే ఉపఎన్నికలు, పండుగలు, ఇతర శుభకార్యాలున్నాయి. వాటిల్లో పాల్గొనేవారి సంఖ్యా పరిమితులకు మనవాళ్లెప్పుడో తిలోదకాలిచ్చారు. ఎక్కడ చూసినా, జనం ఏ బెరుకూ? జాగ్రత్తలు లేకుండా పెద్ద సంఖ్యలో గుమిగూడుతున్నారు. జనాభాలో 75 శాతానికి పైబడి మాస్కులు లేకుండానో, నామ మాత్రంగా ధరించో ఉంటున్నారని ఒక అధికారిక సర్వేనే వెల్లడించింది. భౌతిక దూరాలు పాటించడం, శానిటైజర్ల వినియోగం కూడా తగ్గింది. ఇప్పుడు దాదాపు ఏ కట్టడీ (లాక్‌డైన్) లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో రాత్రిపూట కర్ఫ్యూ ఇంకా అమలవుతోంది. దేశమంతా బడులు, కళాశాలలు, ఇతర విద్యా సంస్థల్ని తెరిచారు. సినిమాలు, మాల్ సెంటర్లు, వాణిజ్యం, వర్తకం వంటి కార్యకలాపాల కేంద్రాలన్నింటినీ తెరచుకొమ్మన్నారు. విధి?నిషేధాలతో జనహితంలో కట్టడి పాటించడం ఒకవైపు, రోజువారీ కార్యకలాపాల్ని పునరుద్ధరించి, ఆర్థిక వ్యవస్థను పరుగెత్తించడం మరోవైపు... ప్రభుత్వాలకు పరస్పర విరుద్ధ ప్రయోజనాంశాలు! పరిస్థితులు చెయిుదాటి మళ్లీ కట్టడి విధించాల్సిన పరిస్థితులే వస్తే... పౌరులు, ముఖ్యంగా పేద?అల్పాదాయ వర్గాలు ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా దినకూలీలు! ఇది పునరావృతం కాకుండా పౌరసమాజమే చొరవ తీసుకోవాలి. మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం, నిరంతర పరిశుభ్రత బాధ్యతగా భావించి, పాటించాలి. సామూహిక రోగనిరోధకతపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. బూస్టర్ డోస్‌ల అవసరం పెరుగు తోంది. వివిధ దేశాల్లో అందుకోసం ప్రత్యేక అనుమతులు ఇస్తున్నారు. వెనుకబడిన పలు దేశాల్లో ఇంకా తొలి విడత టీకా ప్రక్రియ కూడా పూర్తి కాలేదు. ఈ అసమానతలు మంచిది కాదు. మనం వంద కోట్ల టీకాలివ్వడం ఇటీవలే పూర్తిచేసుకున్నాం. మూడో అల వచ్చినా తట్టుకునేలా ఆక్సిజన్ సరఫరా, పడకల అందుబాటు, ఇతర వైద్య వ్యవస్థల్ని రాష్ట్ర?కేంద్ర స్థాయిలో సమకూర్చుకుంటున్నాం. రెండు టీకాలు తీసుకున్న తర్వాత కొన్ని నెలలకు రోగనిరోధకత పడిపోయి వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది. దానికి విరుగుడుగా అందరూ బూస్టర్ డోస్ తీసుకోవాల్సి ఉంటుందనే ప్రచారం మిన్నంటింది. కోవిడ్‌ని ఎదుర్కొనే క్రమంలో ప్రపంచ జనమంతా ఇలా నిరంతరం టీకాలు, బూస్టర్లు తీసుకుంటూనే ఉండాల్సి వస్తే, ఇదొక ఫార్మా కార్పొరేట్?పారిశ్రామిక రంగం దీర్ఘకాలిక కుట్రేమో? అన్న అనుమానాలకు బలం చేకూరుతోంది. ఇలాంటి అరిష్టాలన్నీ అధిగమించి గట్టెక్కాలంటే పౌరుల అప్రమత్తత, జాగ్రత్తలే ప్రధానం!



## ఆరేళ్లలో 4611 కోట్ల దోపిడీ

హైదరాబాద్, డిసెంబర్ 1, :హైదరాబాద్‌లో కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. పోలీసులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా ప్రజల అత్యాశ, అమాయకత్వం కారణంగా సైబర్ మోసగాళ్లు ఎప్పటికప్పుడు సరికొత్త మార్గాల్లో రెచ్చిపోతూనే ఉన్నారు. ఇలా ఆరేళ్లలో సైబర్ మోసాల కింద హైదరాబాదీలు ఎంత నష్టపోయారో తెలిస్తే కళ్లుబైర్లు కమ్మడం ఖాయం. రోజుకు రూ. 2,13,49,092.. నెలకు రూ. 64,04,72,775.. ఏడాదికి రూ. 768,56,73,302.. ఆరేళ్లల్లో రూ. 4611,40,39,817.. నగరంలో సైబర్ మోసగాళ్లు కొట్టేసిన మొత్తమిది. 2015?2020 మధ్య ఆరేళ్ల కాలంలో 9,101 మోసాల కేసుల్లో హైదరాబాద్ వాసులు కోల్పోయింది అక్షరాలా 4వేల కోట్ల 6వందల 11 కోట్ల 40 లక్షల రూపాయలు. ప్రజల్లో ఉన్న ఆశ, అమాయకత్వం, నమ్మకమే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మోసపాలకు తెరలేపుతున్నారు. సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేరగాళు చిక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఎవరికి ఫిర్యాదు చేయాలన్నది సామాన్యులకు స్పష్టంగా తెలియక, స్థానిక పోలీసుల నుంచి సరైన స్పందన లేక అనేక కేసులు నమోదు కావట్లేదు. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదైనా సరైన దర్యాప్తు సాగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సైబర్ మోసాల్లో సగానికి సగం పోలీసులకు వరకు రావడం లేదని, వచ్చినా అందులో సగం వరకు పరిష్కారం కావడం లేదని తెలుస్తోంది. సైబర్ మోసంలో డబ్బులు పోతే అవి తిరిగి రావడం అసాధ్యమనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు హైదరాబాద్ పోలీసులు నిందితులను పట్టుకుని సొమ్ము రికవరీ చేస్తున్నా... ప్రజలు పోగొట్టుకుంటున్న దానితో పోలిస్తే ఆ మొత్తం చాలా తక్కువనే చెప్పాలి. ఇటీవల కాలంలో సైబర్‌నేరగాళ్లు నానాటికీ పేట్రేగుతుండటం, ఆర్థిక నేరాల వల్లే ప్రజలు ఎక్కువ నష్టం పోవడాన్ని పరిగణలోకి తీసుకున్న పోలీసులు అనేక చర్యలు చేపడుతున్నారు. సైబర్ నేరాల పట్ల ఓ వైపు ప్రజలకు అవగాహన కల్పిస్తూనే.. ప్రాథమికంగా దర్యాప్తు అధికారులకు మెళకువలు నేర్పిస్తున్నారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) అధికారులకు సైబర్, ఎకనమిక్ నేరాల దర్యాప్తుపై ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నారు. తీవ్రమైన నేరాల్లో ఆదాయపుపన్ను శాఖతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమాచారం ఇస్తున్నారు.

## అనాథ వృద్ధుల ఆశ్రమంను ఆదుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల



యాదాద్రి- భువనగిరి జిల్లా 30 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి:రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు నార్కట్ పల్లి మండల కేంద్రంలోని "అనాథ వృద్ధుల ఆశ్రమం" లో రోటరీ చిట్యాల అధ్యక్షుడు మందడి జనార్దన్ రెడ్డి దాతృత్వం లో రెండు క్వి%శీ%టాల బియ్యం డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, న్యూ క్లబ్స్ తెలంగాణ రీజియన్, మందడి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆశ్రమ నిర్వాహకులు నూతనగంటి కవిత కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ 2022-23 చిట్యాల క్లబ్ కార్యదర్శి తీగల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు మేడి ఉపేందర్, కోశాధికారి దేవరపల్లి భగవంత రెడ్డి, భువనగిరి పోర్ట్ కార్యదర్శి జిట్ట భాస్కర్ రెడ్డి,సభ్యులు కొలను చెలిమి జంగయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మనం ఎంత ఇచ్చామని కాదు... ఇతరుల అవసరాన్ని గుర్తించి మంచి మనసుతో చేసే ఏలాంటి సహాయం మైన గొప్పదని అలాంటి ఆలోచన రావడమే గొప్ప అని గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆశ్రమ వాసులు సహృదయంతో ముందుకొచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డుపై పారుతున్న నీటిని ఆపి రోడ్డును మరమత్తు చేయించాలని సిపిఎం డిమాండ్....



ఇబ్రహీంపట్నం నవంబర్ తేది 1ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలంలో బండాలేమూర్ గ్రామంలో సాతెల్లి జగన్ ఇంటి నుండి గూదే బిక్షపతి ఇంటి వరకు మిషన్ భగీరథ తాగునీటి పైప్లైన్ లీకేజ్ అయ్యి నీళ్లు రోడ్డు పై నిలిచి గుంతలు గుంతలు గా ఏర్పడి మురికి గంటలుగా చెరువులను తలపిస్తులీ నడవలేని స్థితికి చేరుకుంది. రెండు నెలల నుంచి ఈ దుస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు దీనిని వెంటనే రిపేర్ చేయించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బండ లేమూర్ పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం పార్టీ తరపున వినతిపత్రం అందజేయడం జరిగింది. రోడ్డుపై నీళ్లు నిలిచి గుంతలు గా ఏర్పడి నడవలేని స్థితిలో ఉంది. బస్తీవాసులు వచ్చేపోయే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున లీకేజీలు బాగుచేసి రోడ్డును మరమతు చేయాలని కోరుతున్నారు. చరిత్రలో కూడా బండా లేమూర్ గ్రామంలో ఇలాంటి పరిస్థితులు జరగలేదని అన్నారు. ఇప్పటికైనా బాగుచేయకపోతే జిల్లా కలెక్టర్ ను కలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పల్లె వీరయ్య, పొచమోని కృష్ణ, మాజి ఎంపీటీసీ వట్టి వెంకటేష్, వార్డు మెంబర్లు జోగు శ్రీనివాస్, జోగు రాజు,మాజి వార్డు సభ్యులు జాపల సుదర్శన్, గ్రామస్థులు వట్టి రాజు, మల్లం జంగయ్య, జాపరిగుడెం సత్తయ్య, కూతురు చంద్రకళ, కొంకాని జంగయ్య, జోగు బుగ్గరాములు, గడ్డం రవి తదతరులు పాల్గొన్నారు.



## కార్మిక చట్టలను కలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 1ప్రజాపాలన ప్రతినిధి :భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ 22-25 జనవరి న జరిగే తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ లో మాస్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి %ఎష్ట్ర%. ఎల్లేశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కళరస్తున్న పరిస్థితి ఉందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం హామలు చేయని పరిస్థితి ఉందన్నారు.44 చట్టలను 4 కోడ్ లుగా చేసి కార్మికులు హక్కులను కలరాస్తున్న కేంద్రం లో ఉన్నటువంటి బిజెపి, రాష్ట్రంలో వున్నా తెరాస ప్రభుత్వాలు గద్దెదించాలన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్క యంజాల్ లో జనవరి 22-25 జరిగే తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యమంలో జిల్లా సెక్రటరీ సభ్యులు బి. సామెల్, సిపిఎం మండల కార్యదర్శి. చేతాల్ల జంగయ్య,శంకర్,ముసిలయ్య గణేష్, జగన్, యాదగిరి, బుగ్గరాములు, షేప్పివున్నిసా, స్వప్న,భిక్షపతి, యాదయ్య, యాదయ్య, సాయఫ్, లింగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోపయ్య కుటుంబాన్ని పరామర్శించిన మల్లిబాబు యాదవ్..

తల్లాడ, డిసెంబర్ 1 (ప్రజాపాలన న్యూస్): . తల్లాడ మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన జొనబోయిన గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాచబంటి పాపారావు, పంపాద్రి, లింగయ్య రామకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన నిరుపేద రైతుబిడ్డ

బోనకల్, డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి వ్యవసాయ కూలీలైన వెంకటేశ్వర్లు, దుర్గ దంపతుల కుమారుడు గుడిద గోపి వ్యవసాయ శాస్త్రంలో పీహెచ్ డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించాడు. ఇంటర్ పూర్తి అయ్యాక ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ప్రోత్భలంతో మరియు వ్యవసాయం పై మక్కువతో ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ జాయన్ అయ్యి 2016 లో పూర్తి చేసారు. తమిళనాడు విశ్వ విద్యాలయంలో ఎమ్ టెక్ (వ్యవసాయ శాస్త్రం) 2018 పూర్తి చేసారు. అనంతరం కేరళ విశ్వ విద్యాలయంలో కేరళ రాష్ట్రంలో తరచుగా వచ్చే వరదల పై పరిశోదనలు చేసినందుకు గాను జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికలలో 7 పరిశోదనా పత్రాలు,5 వ్యాసాలు ప్రచురించారు. పేదరికం వెంటాడుతున్న వెనుకడుగు వేయక డాక్టరేట్ పట్టా పొంది గుడిదే గోపి లక్ష్యం సాధించాడు. ప్రస్తుతం డాక్టరేట్ పట్టా పొంది ప్రొ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు.పట్టుదల ఉంటే కానిది ఏది లేదు అనడానికి మంచి ఉదాహరణగా నిలిచాడు.సోదరి అగ్రికల్చర్ డిప్లమాలో విద్యను అభ్యసించి ఉద్యోగ వేటలో ఉంది. ఇంతటి ప్రోద్భలం అందించిన తల్లిదంద్రులకు మరియు ఉపాధ్యాయులకు గోపి అభినందనలు తెలిపాడు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 లో ప్రథమ స్థానం సాధించుటయే లక్ష్యం కావాలి

### కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ ఆకాంక్ష



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ నందు కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ బుధవారం పారిశుధ్య సంబందిత ప్రజారోగ్య మరియు ఇంజనీరింగ్ విభాగముల క్షేత్ర స్థాయి అధికారులు మరియు సిబ్బందితో మెరుగైన పారిశుధ్య నిర్వహణ కొరకు తీసుకొనవలసిన చర్యలపై సమీక్షించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2021 లో మూడవ స్థానం సాధించుటకు శ్రమించిన పారిశుధ్య కార్మికుల నుండి పై స్థాయి అధికారుల యొక్క కృషిని అభినందించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 నందు మొదటి స్థానం సాధించే దిశగా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రధానంగా పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటీ టాయిలెట్స్, పబ్లిక్ యూరినల్స్ నిర్వహణ అత్యంత సమర్ధవంతంగా ఉండవలెనని, సదరు టాయిలెట్స్ వద్ద విధిగా ఫీడ్ బ్యాక్ చార్ట్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ అధికారులు సంతకం చేయాలని ఆదేశించారు. మూడు కాలువలు మరియు కాలవగట్లు ఎల్లప్పుడూ చెత్త రహితంగా పరిశుభ్రంగా ఉండునట్లుగా చూడవలెనని, ఇందు కొరకు అవసరమగు సిబ్బంది వివరములతో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గృహములు, వ్యాపార, వాణిజ్య సముదాయాల వారు విధిగా చెత్తను విభజించి పారిశుధ్య సిబ్బందికి అందించునట్లుగా పర్యవేక్షణ జరుపవలెనని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పరిస్టితులను మెరుగుపరచుటకు టెక్నాలజీ వినియోగంతో సత్వరమే పారిశుధ్య సమస్యలను పరిష్కరించుటలో సంబందిత విభాగములతో సమన్వయము చేసుకుంటూ సూక్ష్మస్థాయి ప్రణాళికలతో అలసత్వం లేకుండా చేపట్ట బడిన ప్రతి కార్యక్రమము నిరంతరం కొనసాగునట్లుగా చూడాలని అన్నారు. రాబోవు స్వచ్ఛ్ సర్వేక్షణ్ లో మొదటి స్థానం సాదించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.జి.గీతాభాయి, ఎస్.ఇ (ప్రాజెక్ట్స్) పి.వి.కె భాస్కర్ రావు, హెల్త్ ఆఫీసర్లు, ఇంజనీర్లు, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# 'గమనం' విడుదలకు అంతా సిద్ధం




శ్రియ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గమనం. ఈ సినిమా మూడు విభిన్నమైన కథలతో ఆసక్తికర స్క్రీన్ ప్లేతో సాగబోతుంది. ఆ మూడు కథలకు సంబంధించిన విషయాలు హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయి. ప్రతి ఒక్కరు కూడా ఫీల్ కు గురి అయ్యేలా ఉంటుందని ఇప్పటికే విడుదల అయిన టీజర్ మరియు ట్రైలర్ ను చూస్తుంటే అర్థం అవుతోంది. ట్రైలర్ తో సినిమాపై అంచనాలు ఆసక్తిని పెంచడంలో సక్సెస్ అయ్యాయి. ముఖ్యంగా ట్రైలర్ లో చివర్లో వచ్చిన వరద షాట్స్ సినిమా లో అసలు ఉండబోతున్న మ్యాటర్ ఏంటీ అన్నట్లుగా ఆసక్తిని కలిగిస్తుంది. తెలుగు లో మాత్రమే కాకుండా సౌత్ లో అన్ని భాషల్లో నార్త్ లో హిందీలో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. డిసెంబర్ 10వ తారీకున విడుదల కాబోతున్న ఈ సినిమా లో శ్రియా మాత్రమే కాకుండా ప్రియాంక జవాల్కర్ ఇంకా పలువురు నటీ నటులు కనిపించబోతున్నారు. శ్రియ ఈ సినిమాలో చెవిటి తల్లి పాత్రలో కనిపించబోతుంది. భర్త చేతిలో మోస పోయి చిన్నారిని పెంచుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటుంది. మరో వైపు క్రికెట్ అంటే ప్రాణం అయిన వ్యక్తి అమ్మాయి ప్రేమలో పడి తన జీవితాన్ని ఎలాంటి మలుపులు తిరిగేలా చేసుకున్నాడు అనేది ఇంకో కథ. ఇక చివరగా చెత్త ఏరుకునే పిల్లలు తమ పుట్టిన రోజు గురించి.. పుట్టిన రోజు వేడుక గురించి సెర్చ్ చేస్తూ ఉంటారు. అలాంటి ఈ మూడు కథలకు ఉన్న కనెక్షన్ ఏంటీ.. అసలు ఎందుకు ఈ మూడు కథల్లో విషాదం జరిగింది అనేది సినిమా. గత ఏడాది కాలంగా గమనం సినిమాకు సంబంధించిన ప్రమోషన్ వీడియోలు మరియు పోస్టర్ లు సందడి చేస్తూనే ఉన్నాయి. ప్రతి ఒక్కరు కూడా సినిమా పై అంచనాలు పెంచే విధంగా మాట్లాడారు. నిత్యా మీనన్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుంది. ఆమె సింగర్ గా వింటేజ్ లుక్ లో కనిపిస్తుంది. మొత్తానికి ఈ సినిమా అన్ని రకాల మనుషులను అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే కథను కలిగి ఉందని ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. కనుక సినిమా తప్పకుండా ఆకట్టుకునే విధంగా ఉంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు.

# "పుష్ప" రాజ్ వేడుకకి గెస్ట్ పై క్లారిటీ.?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియన్ సినిమా "పుష్ప" కోసం అందరికీ తెలిసిందే. మొత్తం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పార్ట్ 1 ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతూ ఫైనల్ షూట్ కి కూడా సన్నద్ధం అయ్యింది. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ కి సంబంధించి కొన్ని రోజులు నుంచి ఓ టాక్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి స్పెషల్ గెస్ట్ గా పలువురు బిగ్ స్టార్స్ పేర్లే వినిపించాయి కానీ లేటెస్ట్ గా ఇంకో టాక్ ఏమిటంటే పుష్ప వేడుకకి ఏ గెస్ట్ ని పిలవబోవడం లేదట. అయితే ఇది తెలుగు వెర్షన్ వరకూ మాత్రం అని తెలుస్తుంది. లాస్ట్ టైం లానే ఈసారి కూడా సోలో ప్రీ రిలీజ్ నే ఉంటుందట. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ భారీ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.


# బాలయ్యతోనే బ్రహ్మీ పరాచికమా?




వాట్టూడూ .. వాట్ నాట్టూడూ? ఏమిటా పరాచికం.. ఆ ఇద్దరి మధ్యా ఎంతగా చనువు ఉంటే మాత్రం.. బ్రహ్మీతోనే పరాచికమా? ఏదైతేనేం నటసింహా నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా ఓటీటీ డెబ్యూ బ్లాక్ బస్టర్ హిట్ అనే చెప్పాలి. ఇప్పటికే పలువురు గెస్ట్ లతో బాలయ్య అన్ స్టాపబుల్ ఎపిసోడ్స్ ఆద్యంతం రక్తి కట్టిస్తున్నాయి. ఆయన వ్యాఖ్యానం నభోతోన భవిష్యతి అన్న చందంగా సాగుతోంది. ఎన్.బి.కే విసిరే చెణుకులు చాకచక్యమైన పంచ్ లు జోక్ లు అన్నీ పటాకాలా పేల్తున్నాయి. మొత్తానికి ఆహా టీఆర్పీ ని పెంచడంలో బాలయ్య పెద్ద సక్సెసయ్యారనే చెప్పాలి. ఇటీవల మోహన్ బాబు.. నానీ లాంటి స్టార్లతో షోలు సక్సెసయ్యాయి. ఇప్పుడు బ్రహ్మానందం- అనీల్ రావిపూడితో కలిసి అన్ స్టాపబుల్ విత్ ఎన్.బి.కే మూడో ఎపిసోడ్ స్ట్రీమింగుకి రెడీ అవుతోంది. ఈ ఎపిసోడ్ కూడా అదరగొడుతుందనే అభిమానులు వేచి చూస్తున్నారు. దశాబ్దాల కెరీర్ జర్నీ సమాంతరంగా సాగించిన హాస్య బ్రహ్మ బ్రహ్మానందం - నందమూరి బాలకృష్ణ కాంబినేషన్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి. ఎన్నో కామెడీ సన్నివేశాల్లో కలిసి నటించి అభిమానుల్లో నవ్వులు పూయించారు. ఆ ఇద్దరి మధ్యా ఎంతో సాన్నిహిత్యం ఉంది. అందుకే ఆహాలో తాజా ఎపిసోడ్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని హిలేరియస్ కామెడీతో కడుపుబ్బా నవ్విస్తుందని భావిస్తున్నారు. నటసింహా బాలకృష్ణ నటించిన అఖండ రేపటి నుంచి థియేటర్లలో వైలెంట్ యాగానికి రెడీ అవుతోంది. దాదాపు 55కోట్ల ప్రీబిజినెస్ చేసిన ఈ చిత్రం అంతకు మించి నెట్ వసూలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. థియేటర్లలో అత్యంత భారీగా రిలీజ్ చేసేందుకు సన్నాహకాల్లో ఉంది టీమ్.


## బాలీవుడ్ హీరోయిన్లను వదిలేసి...

# సమంత వెంటపడ్డారా..?



తెలుగు .. తమిళ భాషల్లో సమంత స్టార్ హీరోయిన్ గానే వెలుగొందుతోంది. వివాహమైన తరువాత కూడా తన దూకుడును ఎంత మాత్రం తగ్గించని సమంత విడాకుల తరువాత అదే స్టార్ స్టేటస్ ను కొనసాగించడానికి రంగంలోకి దిగిపోయింది. ఈ నేపథ్యంలో సినిమాలు .. ఐటమ్ సాంగులు .. వెబ్ సిరీస్ లు దేనినీ వదిలేది లేదు అన్నట్టుగా దూసుకుపోతోంది. అందులో భాగంగానే ఆమె 'పుష్ప' సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ చేస్తోంది. అందుకు సంబంధించిన ఒక స్టిల్ నిన్న సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. ఇక సమంత బాలీవుడ్ సినిమాలపై ఎక్కువగా ఫోకస్ పెడుతోంది. అక్కడి అవకాశాల కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తోందనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో యష్ రాజ్ ఫిలిమ్స్ వారు సమంతకి ఒక భారీ ఆఫర్ ఇచ్చారట. తమ బ్యానర్లో మూడు సినిమాలు చేయవలసి ఉంటుందనే డీల్ ను ఆమె ముందుంచారట. అందుకు సమంత అంగీకరించిందని అంటున్నారు. మూడు సినిమాల మీద సమంతకు ముట్టే పారితోషికం భారీస్థాయిలో ఉందని చెప్పుకుంటున్నారు. అయితే బాలీవుడ్ భామలు ఎంత ఫాస్టుగా ఉంటారనేది అందరికీ తెలిసిందే. వాళ్లు ఇంత గొప్ప అవకాశాన్ని సమంత వరకూ రానిస్తారా? అనేదే ఒక డౌటు. ఇక పెద్ద బ్యానర్లు ఎప్పుడూ కూడా అన్ని భాషల్లోను దగ్గర దగ్గరగా అదే స్థాయి క్రేజ్ ఉన్నవారికి అలాంటి అవకాశాలను ఇస్తుంటారు. తెలుగు .. తమిళ భాషల్లో సమంతకు మంచి క్రేజ్ ఉంది. ఇక హిందీలో ఆమె చేసింది వెబ్ సిరీస్ మాత్రమే. బాలీవుడ్ సినిమాల పరంగా ఆమె కెరియర్ అక్కడ అ ఆ ల నుంచి మొదలు కావలసిందే. అలాంటిది బాలీవుడ్ ముద్దుగుమ్మలను వదిలేసి సమంతతో మూడు సినిమాల డీల్ కుదుర్చుకుంటారా అనేదే సందేహం. ఇక తెలుగులో సమంత నుంచి వచ్చే పెద్ద సినిమా ఏదైనా ఉందీ అంటే అది 'శాకుంతలం' మాత్రమే. గుణశేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా శకుంతల – దుష్యంతులకి సంబంధించిన కథతో నిర్మితమైంది. అద్భుతమైన దృశ్యకావ్యంగా ఈ సినిమాను గుణశేఖర్ తీర్చిదిద్దుతున్నాడు. వచ్చే ఏడాదిలో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదలవుతుంది. ఆ సినిమా హిట్ అయితే బాలీవుడ్ లో సమంత క్రేజ్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. మరి 'శాకుంతలం' పనులను సైలెంట్ గా చక్కబెడుతున్న గుణశేఖర్ నుంచి ఎప్పుడు ఎనౌన్స్ మెంట్ వస్తుందో చూడాలి.

# పుష్పక విమానం ఓటీటీ స్ట్రీమింగ్ అలర్ట్




ఆనంద్ దేవరకొండ నటించిన పుష్పక విమానం నవంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. విజయ్ దేవరకొండ స్వయంగా నిర్మించిన ఈ సినిమాను చాలా అగ్రసివ్ గా ప్రమోట్ చేయడం జరిగింది. దాంతో సినిమాకు మంచి ఓపెనింగ్స్ వచ్చాయని ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు. ఇక ఈ సినిమా పూర్తిగా సేఫ్ ప్రాజెక్ట్ అని.. విజయ్ దేవరకొండకు కమర్షియల్ గా ఈ సినిమా మంచి ఫలితాన్ని తెచ్చి పెట్టింది అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కమర్షియల్ గా మంచి సక్సెస్ అయిన పుష్పక విమానం మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఈసారి ఆహా వారు భారీ ఎత్తున ప్రమోట్ చేస్తూ పుష్పక విమానంను స్ట్రీమింగ్ చేయబోతున్నారు. టాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాను ఆహా వారు భారీ మొత్తానికి కొనుగోలు చేయడం జరిగిందట. విజయ్ దేవరకొండ విడుదల అనంతరం నెల రోజుల తర్వాత స్ట్రీమింగ్ చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ రైట్స్ ను అమ్మేయడం జరిగింది. ఈ సినిమాను ఆహా వారు డిసెంబర్ 10న స్ట్రీమింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఇటీవలే సినిమా వచ్చిన కారణంగా జనాల్లో ఇంకా ఆసక్తి ఉంది. పబ్లిసిటీ అగ్రసివ్ గా చేయడం వల్ల మంచి పబ్లిసిటీ దక్కింది. కనుక ఆహా లో కూడా ఈ సినిమాను చూసేందుకు జనాలు ఎగబడే అవకాశం ఉందంటున్నారు. అందుకే మరీ ఆలస్యం చేయకుండా ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఆహా లో ఈమధ్య కాలంలో వరుసగా క్రేజీ మూవీస్ స్ట్రీమింగ్ అవుతున్నాయి. చిన్న సినిమాలే అయినా కూడా మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. దాంతో పుష్పక విమానం కూడా ఆహా ఓటీటీ లో తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఆహా లో ఈ మద్య కాలంలో స్ట్రీమింగ్ అవుతున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ దక్కింది. కనుక ఆ సెంటిమెంట్ తో ఈ సినిమా కూడా ఓటీటీ లో విడుదల అయ్యి మంచి టాక్ ను దక్కించుకుని అత్యధిక రన్ టైమ్ ను కూడా దక్కించుకుంటుందనే నమ్మకంను ఆహా టీమ్ వ్యక్తం చేస్తున్నారు. ఆనంద్ దేవరకొండకు ఈ సినిమా తో నటుడిగా మంచి పేరు వచ్చింది. లేచి పోయిన భార్య కోసం వెదికే పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించిన విషయం తెల్సిందే.

# జెర్సీ మేకర్స్ రిలీజ్ ముందు కొత్త పోస్టర్




తెలుగులో క్రిటిక్స్ ప్రశంసలు పొందిన జెర్సీ చిత్రాన్ని హిందీలో అదే టైటిల్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. హిందీ జెర్సీ చిత్ర నిర్మాతలు కొత్త పోస్టర్ తో అభిమానులను అలరించారు. ఒరిజినల్ తెలుగు సినిమా జెర్సీకి దర్శకత్వం వహించిన జాతీయ అవార్డు గ్రహీత గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం కొత్త సంవత్సరం కానుకగా ఒక రోజు ముందే అంటే డిసెంబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొత్త పోస్టర్ సినిమాలో తండ్రీ కొడుకుల బంధానికి ప్రాణం పోసింది. షాహిద్ కపూర్ నటించిన జెర్సీ ఇప్పటికే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రంగా ప్రచారం ఉంది. అందుకే సరైన రిలీజ్ తేదీని టీమ్ ఫిక్స్ చేసుకుంది. కబీర్ సింగ్ లాంటి అద్భుతమైన విజయం తర్వాత కొంత గ్యాప్ తో షాహిద్ జెర్సీ సినిమా చేస్తున్నారు. ఇప్పటికే పోస్టర్లు.. వీడియోలు హృదయాలను గెలుచుకున్నాయి. షాహిద్ కపూర్ పాత్ర.. అతని కొడుకు కిట్టు (రోనిత్ కమ్రా పోషించిన) షూలేస్ లను కడుతున్న పోస్టర్ ఆద్యంతం ఎమోషన్ ని కలిగిస్తోంది. తన కొడుక్కి జెర్సీ అయినా కొనివ్వలేని తండ్రిగా.. విఫలమైన క్రికెటర్ గా షాహిద్ నటిస్తున్నారు. జెర్సీ హృదయాల్ని కదిలించే కథ. కలల్ని నిజం చేసుకోవాలనుకునే యువతరం కథ.. యూత్ శక్తిపై మీకు నమ్మకం కలిగించేలా.. సినిమా ఆద్యంతం సీటు అంచున ఉంచేలా అద్భుతంగా తెరకెక్కిందిట. ఈ చిత్రంలో షాహిద్ కపూర్ సరసన మృణాల్ ఠాకూర్ తొలిసారిగా నటిస్తుంది. సీనియర్ నటుడు పంకజ్ కపూర్ పెద్ద తెరపైకి తిరిగి వస్తున్నారు. అతను ఈ చిత్రంలో క్రికెట్ కోచ్ గా కనిపిస్తాడు. తాజాగా షాహిద్ ఇన్స్టాగ్రామ్లో పోస్టర్ను పంచుకున్నాడు. "తండ్రిగా ఇది నాకు ఇష్టమైన జెర్సీ పోస్టర్" అని రాశాడు. అతని సోదరుడు ఇషాన్ ఖట్టర్ పోస్టర్ కోసం వ్యాఖ్యల విభాగంలో తన హార్ట్ ని కురిపించాడు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ – అమన్ గిల్– దిల్ రాజు– ఎస్ నాగ వంశీ సమర్పిస్తున్నారు. షాహిద్ కపూర్ మళ్లీ జెర్సీ ట్యూన్స్ ని హమ్ చేయడం కోసం కబీర్ సింగ్ సంగీత స్వరకర్తలు సచేత్–పరంపరా ని బరిలో దించారు. షాహిద్ ఇటీవల తన అభిమానులతో ఇంటరాక్ట్ అయ్యాడు. అతని జెర్సీ షూట్ గురించి అనేక విషయాలు వెల్లడించాడు. ఒక ప్రశ్నకు సమాధానంగా.. షాహిద్ కపూర్ సినిమా చిత్రీకరణ సమయంలో తన పెదవికి గాయం అయిన సంగతి తెలిసిందే. 31 డిసెంబర్ డేట్ లాకైంది. నానీ జెర్సీలా మెప్పిస్తుందా లేదా? అన్నది వేచి చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com